16 పేజీలు సంపుటి 6 సంచిక 3 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 15-7-77 1 రూపాయి

తారలట్రస్టు: సవేరాసుందరి అసంతృప్తి
సవేరాసుందరికి ఘాటైన సమాధానం
పట్టుచీర సన్మానాలు: మధ్యలో మోసాలు
శ్రీకాకుళం సినీ విభావరి తమాషాలు



తారగా వెలగాలంటే మగవాడికి ప్రతిభకావాలి. ఆడదానికి 'సరుకు' కావాలి. వున్న సరుకును మరింత మేగ్నిఫై చేసి చూపించగల తెలివి కావాలి. ఎలా కూర్చుంటే ఏ 'కళ' ఎంత రాల్తుందన్నది తెలిసుండాలి. జయశ్రీ చిత్ర వారి 'అడవిరాణి' లో కె. ఆర్. విజయ కొత్త పుంతలు తొక్కిందట!

తారల గుద్దులాటలు: క్లైమాక్స్ ఘట్టాలు

ఎడిటోరియల్

పోలిటిక్స్‌లో సెక్స్ : సెక్స్‌లేనిదే ఏదీలేదు!

పొలిటిక్స్‌కి సెక్స్‌కి అవినాభావ సంబంధం వుంది. ఈ రెండింటినీ ఎప్పుడూ ఎవరూ విడదియ్యలేకపోయారు ఎన్ని మెట్ట వేదాంతాలు వల్లించినా.

మగవాడికి సెక్స్ కావాలి. ఆడదానికి డబ్బు కావాలి, లేదా అధికారం కావాలి. అధికారం కావాలంటేపలుకుబడిలో వుండాలంటే కనీసం అధికారంలో వున్నవాణ్ణి ఆక్రమించుకోవాలి. ఆ ఆక్రమణ కారణంగా తన పలుకుబడి పెరుగుతుంది. పలుకుబడితో పాటు ఆర్థిక వసతులు పెరుగుతాయి.

కనుకనే కాస్త షోకేళా ఆడదెప్పుడూ అధికారంలోవున్న వాళ్ళమీద కన్నేసి వుంచుతుంది. అదను దొరగ్గానే ఆక్రమించుకుంటుంది. అధికారంలో వున్నవాడికి అన్ని విధాలా సంతృప్తి వుంటుంది అందమైన ఆడవాళ్ళు మినహా. అందమైన ఆడవాళ్ళు వాళ్ళంతట వాళ్ళు ఎదురైతే మీదపడితే ఎవడు కాదనగలడు గనుక!

రామాయణం జరిగిందీ భారతంజరిగిందీ నిన్నమొన్నటి బ్రిటన్‌కు చెందిన మాక్మిలన్ గవర్నమెంటు పడిపోయిందీ అర్ధాంతరంగా ఆకాశోన్నతంగా ఎదిగిపోయిన సంజయ్‌గాంధీ తపాసుని నేలకి ఒరిగిపోయిందీ అంతా ఆడదాని కారణంగానే. ఆడదాని అందాలూ మగవాడి అధికారమదం రెండూ కలగలుపుగా కలిసిపోయి ఒక 'కథ'గా మారిపోయినప్పుడే రాజకీయాలూ అరాజకాలూ పతనాలూ ప్రాభవాలూ అన్నీ పుట్టుకొస్తాయి. పడిపోయిన రాజ్యాలు పడిపోతూవుంటాయి. ఆ శిథిలాల్లోంచి కొత్తవి పుట్టుకొస్తూవుంటాయి ఏ దేశచరిత్ర చూసినా అందమైన ఆడదాని తొడల మధ్య నలిగిందే. ఏ దేశగాథ చదివినా అందాల సుందరుల బ్లౌజు హుక్కుల్లోంచి రాలిపడ్డదే. ప్రపంచ చరిత్రలూ సృష్టి స్థితి లయలూ అన్నిటికీ ఆడదాని అందాల అనుగ్రహాలే కారణాలు!

సంజయ్‌గాంధీ తప్పుచెయ్యలేదు. ఆ వయస్సూ ఆ మనస్సూ దొరికిన అవకాశమూ అటువంటివి. వేడి చేస్తే వెన్న కరుగుతుంది. అధికారంలోవున్న సమయంలో హంగులున్న ఆడపిల్లలు తగిలితే అదుపూ ఆజ్ఞా విజ్ఞతా వూహ ఏమీ మిగలవు. సంజయ్ వయస్సునీ కోరికల్నీ అవకాశంగా తీసుకున్నారు సన్నిహితులైన దుశ్శీలురు. పాపాన దోషం మరింత చెడగొట్టింది. ఇందిరకు సంజయ్‌కావాలి. సంజయ్‌కి వీళ్ళు కావాలి. వీళ్ళకి సంజయ్ గుప్పిట్లో వుండాలి. సంజయ్‌కి రుక్సానాలూ పీలాలూ మంజులలూ మాలతులూ కావాలి. ఆతడికి కావలసినవి ఆతడికి సమకూర్చేస్తే తమకు కావలసిన మరిన్ని అధికారాలూ జీనత్‌అమాన్‌లూ విద్యాసిన్హాలూ కేండీలూ తమకు లభిస్తాయి!

జీవితాలూ అధికారాలూ సుఖాలూ అన్నీ ఎల్లకాలం సజావుగానే సాగుతాయి అనుకోకపోతే "మనిషి" అన్న పదానికి అర్థమే లేదు. ఉన్నట్టుండి ప్రజలు ఎదురు తిరుగుతారని ఎవడనుకోగలడు? పతనం పది గజాల్లోనే వుందన్నది ఎవడు వూహించగలడు?

అందమైన ఆడది అర్ధాంతరంగా చేతికి అందొస్తే అక్కర్లేదనరు ప్రజలు కూడా. మందుపోసి మదవతిని గదిలోకి పంపిస్తే ఛీఛీ అని యీసడించుకోరు యీ ప్రజలు. తమకు లేనిదీ తమకు దక్కనిదీ తమకు ఊహాతీతమైనదీ ఇంకొకడు అనుభవించేస్తున్నాడు అన్నప్పుడే వస్తుంది యిబ్బంది. ఆ యిబ్బందే ఇందిరనూ సంజయ్‌నీ పతనం చేసింది. నూటికి నూరుపాళ్ళు "ఫామిలీ ప్లానింగ్ ఎక్సెసెస్" మాత్రం కావు. "మారుతీ ఎఫైర్స్" అంతకంటెకావు. అంతకంటె కోట్లు కాజేసినవాళ్ళున్నారు మహానుభావులు ధర్మతేజాల్లాటివాళ్ళు. మరి వాళ్ళందరి మీదా కసి కట్టలేదేమి ప్రజలు?

ప్రజలు ఇందిరను "అమ్మ"గా నమ్మారు. ఆమె యీ ప్రజల్ని ఉపేక్ష చేసి సొంత కొడుకు సంజయ్‌ని ముందుకు తెచ్చి పారేసింది. తల్లి తన బిడ్డల్లో ఒక బిడ్డ పట్ల పక్షపాతం చూపించిననాడు తక్కిన బిడ్డలు ఎదురు తిరక్కపోరు. "కక్ష" ప్రవేశిస్తుంది ఆ చిన్న చిన్న బుల్లి బుల్లి మనస్సుల్లో. అదే పతనం చేసింది శ్రీమతి గాంధీని. సొంత కొడుకు సంజయ్‌ని ముందుకు తెచ్చి బిడ్డలాటి జాతిని హీనంగా చూసింది! ఎలా సహిస్తారు ప్రజలు?!

ఇక పోలిటిక్సూ సెక్సూ సంగతి! ముందే చెప్పాం, రెండూ విడదియ్యరానివనీ ఒకటి రెండవదాన్ని కోరుకుంటుందనీ ఆక్రమించుకుందుకు సదా ప్రయత్నిస్తూ వుంటుందనీ!

ఇందిరపోయి సంజయ్‌పోయి జనతా వచ్చిందని చంకలు గుద్దుకున్నాం మార్చిలో. ఈ జనతా మీద అప్పుడే యీర్ష్య అసహనం క్రోధం పెరుగుతున్నాయి ప్రజల్లో!

"మొరార్జీ ప్రెసిడెంటుగా తెద్దామనుకున్న రుక్మిణీ అరండేల్ ఎవరు? ఆ గవర్నరు ఎవరు? యీ గవర్నరు ఎవరు?" అన్న ప్రశ్నలకు జవాబు లభించడం లేదు వస్తున్న వార్తల్నిబట్టి! యివి చర్చ నీయాంశాలు. వెలికిరాని కథలూ గాథలూ ఎన్ని వున్నాయో ఎన్ని సాగుతున్నాయో....!



ఇది ఎన్.టి.ఆర్. సీజను. పరిశ్రమలో క్రమశిక్షణ లోపించే నిర్మాతలకు కాలయముడు. ఈ యముడు లలిత శివజ్యోతివారి 'సతీసావిత్రి'లో కనిపిస్తాడు మీకు. అదేం చిత్రమోగాని యీ రూపంలో యముడూ కనిపిస్తాడు కృష్ణుడూ కలకల్లాడతాడు. ఈ విషయంలోమాత్రం కంపేరిజన్‌లేని 'విశ్వ విఖ్యాత' నటుడే! అర్హతకు అదృష్టం కలిసొస్తున్న అతి భయంకరుడు!

మగవాడికి వయస్సు మళ్ళవచ్చు. జరా భారంలో పడవచ్చు. ఏది చచ్చినా వాంఛ చావదు. కోరిక నిద్రపోదు. కొత్త నాయికలు చేరకపోయినా పాత కథలు గుర్తుకొస్తూ వుంటాయి. నెమరువేసుకుంటూవుంటారు. అధికారంలోకి వచ్చారు గనుక అలనాటి "ఆ పిల్లకి కాస్త ఉపకారం చేద్దాం" అనిపించకపోదు! మొరార్జీ రుక్మిణి పేరు చెబితే విరుచుకుపడ్డారు జనతా సభ్యులు. అదికూడా ఒక రకం యీర్ష్యే. రుక్మిణి ఏమపకారం చేసిందట వీళ్ళకి? కాని అది అంతే!!

జనతా ముసలివాళ్ళ వ్యవహారాలు చూస్తుంటే సంజయ్‌మీద అసహ్యం కాస్త తగ్గుతోంది. నిన్నటిదాకా "యువతరం" నాయకత్వంలోకి రావాలని గొంతుచించుకున్న జయప్రకాష్ పండు ముదుసళ్ళనీ చాదస్తుల్నీ పాతరాతియుగం వాళ్ళనీ పంపించేస్తున్నాడు పెద్ద పెద్ద అధికార స్థానాల్లోకి! వీళ్ళనీ వీళ్ళ వయస్సునీ వీళ్ళముఖాల్నీ చూస్తుంటే ఏవగింపు కలుగుతోంది. మరీ ముసలి కంపు పెరిగిపోయి కుళ్ళిపోయిన కూమ్ రివరు వాసనే మెరుగనిపిస్తోంది పదకొండేళ్ళ తర్వాత శ్రీమతిగాంధీ రాజ్యం పతనమైతే పదకొండు మాసాలపాటుంటుందా యీ మొరార్జీ ముసలిగవర్నర్ల పాలన అన్నంత జుగుప్స రగులుతోంది.

మద్రాసులో యం. జి. ఆర్. ముఖ్యమంత్రి అయారు. ఈయనకూ వున్నారు చాలా మంది కథా 'నాయికలు'! అంతవరకూ అభ్యంతరంలేదు యువతకు. ఇంత కాలంగా సినిమాల్లోవున్నా యీయనలో కూడా పట్వారీలకు చెందిన ముసలిభావాలూ చాదస్తాలూ ఎక్కువగానే వున్నాయి. అవన్నీ ఆయన నమ్మకాలు కావు. పోలిటిక్స్. పోలిటిక్స్‌కు నీతి వుండదు. నిజాయితీ వుండదు. ప్రజల్ని నమ్మించడం భ్రమ పుచ్చడం మాత్రమే దాని లక్ష్యం! ప్రొహిబిషన్ పెద్ద పోలిటిక్స్. వ్యభిచారం అంతకంటె పెద్ద పోలిటిక్స్. తమకి అవసరమైనవి యింకొకళ్ళకుండకూడదు!

సినిమావాళ్ళు సంతోషించినన్ని క్షణాలు నిలబెట్టుకోలేకపోయింది దాని పవిత్రతను జనతా. ఎవరి గొడవలు వాళ్ళు, ఎవరి పోలిటిక్స్ వాళ్ళు చూసుకుంటున్నారు మూలిగే ఫిలిం పరిశ్రమ నెత్తిమీద మరో తాటికాయ విసిరి! ఎక్కడో వున్న రుక్మిణీ అరండేల్‌కిచ్చిన విలువ కోట్లకుకోట్లు ముట్టచెబుతున్న ఫిలింపరిశ్రమకు యివ్వలేదు జనతా. జనతా వాళ్ళకి కావలసింది సినిమా పరిశ్రమ శ్రేయస్సుకాదు. అందులోని అందాలూ అది యిచ్చే డబ్బూ మాత్రమే!

—ఎడిటర్

భరాటూలు

తారలకు లేనిపోని గౌరవాలిచ్చి నిర్మాతలే పరిశ్రమను పాడుచేసుకుంటున్నారట. చిత్రాలను నాశనం చేసుకుంటున్నారట. కేవలం తారల కారణంగా చిత్రాలు విజయవంతంకావట. ఉన్నట్టుండి మూడు దశాబ్దాల తర్వాత అక్కినేని నాగేశ్వరరావు మంచి వూడిపడ్డ సుభాషితాలివి. సత్యం యేమిటో తెలుసుకుందుకు యింతకాలం పట్టిందాయనకు! నిర్మాతలిచ్చిన లేనిపోని గౌరవాలతో ఏనుగులెక్కి వూరేగడాలతో యింతవాళ్ళు కాలేదా మరి యీ అక్కినేనేమలు! కేవలం వీరివల్లనే యేచిత్రమూ హిట్ కాలేదంటే అది ఒప్పుకోవడం కూడా కష్టంగానే వుంటుంది మరి! అసలు పరిశ్రమకూ నిర్మాతలకూ "తారలకు లేనిపోని గౌరవాలివ్వడం" నేర్పిందెవరు! నాగేశ్వరరావుకాదు! రామారావూకాదు! మరి ఎవరు? ఎవర్ని చూసి, ఎవరికి దక్కుతున్న అదనం 'లేనిపోని గౌరవాల్ని' చూసి యీదుగ్ధ! ఇంతకాలానికి చాలా పత్నీ వ్రతుడనా? అలాగే నాగేశ్వరరావు తల్లిదండ్రులు ఆయనకు ఆ పేరు పెట్టి వుండవచ్చు. అంతమాత్రం చేత బుసలూ విషమూ నాలుకలూ వుంటాయనా అప్పుడప్పుడు విపరీతంగా ఆలోచించేసుకుంటూ వుంటాడు ఆయన తనగురించి తను!

ముసలాళ్ళని (తననూ రామారావునూ) పడగొట్టి పైనుండడానికి ప్రయత్నించారట యీమధ్య ఎవరో! ముసలాళ్ళం అన్నభావం తమకు కూడా ఏర్పడిందేమో అనిపిస్తోంది యీ మాటతీరు చూస్తుంటే. ఎవరు ప్రయత్నించారట యీ "ముసలివాళ్ళని" పడగొట్టి పైకెక్కడానికి? ప్రయత్నించినా ప్రొఫెషనల్ కాంపిటీషనే అవుతుంది గాని 'శతృత్వా'లెలా అవుతాయి? రామారావును పడగొట్టి తను పైనుండడానికి కొంతకాలం ప్రయత్నించలేదా యీ అక్కినేని ఆంధ్రదేశంలో ఆంధ్ర పరిశ్రమ పేరుతో తనే "దేశబంధువు"గా గణుతి కెక్కడానికి విశ్వప్రయత్నంచేసి!



అంతవరకూ దగ్గరకొస్తారు. ఎంతచేసినా ఒప్పుకుంటారు. వ్యవహారం క్లైమాక్స్‌లో పడుతోందనగానే దండం పెట్టేస్తారు. ఇది కొంతమంది కన్నెపిల్లల ప్రవృత్తి. కావలసింది అక్కర్లేదనికాదుభావం. తర్వాత ఏంజరగుతుందో ఏంకడుపొచ్చేస్తుందో అన్న భయం. సుఖాన్నికూడా డామినేట్ చెయ్యగలశక్తి భయానికుంది. ప్రేక్షకులు యీసరికే చూసుంటారు కృష్ణంరాజు ప్రభను ఒదిలేశాడో ఒడిలెయ్యలేదో "గీత సంగీత"లో!

నాగేశ్వరరావు కాటువేసిన కొన్ని ఉదంతాలు! «ముసలివాళ్ళు"అని ఎవరు అన్నారట వీళ్ళని? తారల్ని తార్చిన వాళ్ళదికూడా ఒక వ్యక్తిత్వమా? చిత్రాలమీద కొత్త సుంకం నిజానికి చావుదెబ్బ!

మందికంటె తమ తక్కువ అనీ "లేనిపోని గౌరవాలు" తమకు దక్కడంలేదనీ తెలిపోయిందా అక్కినేనికి?

నాపేరే నాగేశ్వరావు. బుసలుకొడతాను. కాటువెయ్యను. కాటువెయ్యనని కొందరి నమ్మకం అని కూడా అన్నారు చాలా కాలానికి మరోసారి అక్కినేని తన పేరు తాను గుర్తుకు తెచ్చుకుంటూ. పాము మనిషిని చూసి భయపడుతుంది మనిష పామును చూసి భయపడతాడు. యీ మనుషులకు తనంటే భయం తగ్గిందని బాధపడుతున్నాడు కాబోలు యిప్పుడు అక్కినేని! పామునిచూసి మనుషులకు భయం తగ్గిననాడు మనుషుల్ని చూసి పాముకు మరింత భయం ఏర్పడివుండాలి. లేకపోతే యీకంఠ శోష అనవసరం. ఏకాంబరం అంటే అర్థం ఒక్కటే బట్ట గలవాడనా? పద్మనాభం అంటే అర్థం తామరతూడునుంచి పుట్టినవాడనా? గిరిబాబు అంటే కొండకు తండ్రి అనా? కృష్ణ అంటే పదహరువేల గోపికాస్త్రీలూ ఎనమండుగురు పట్టమహిషులూ గలవారనా? లేక రామారావు అంటే ఏక రామారావుచేత విజయా గార్డెన్స్‌లో "ఏరిపారేయిందుకో"లేదా యీ అక్కినేని! ఎవరో కొత్తవాళ్ళు ముందుకొచ్చేస్తున్నారనేప్పటికి ఎందుకింత కంఠశోష "ముసలాళ్ళకి"? కొత్తగా ముందుకొచ్చినవాళ్ళని పాతిపెట్టి తాము ముందుండడానికేగదా యీ "ముసలాళ్ళు" తిరిగి కలిసిపోయింది! కనుక యిక్కడ మనం వాడితే తప్పేముంది ఆపదం!

ఇది బుసకొట్టడమా? కాటు వెయ్యడమా?!

బుసలుకొట్టడం తప్పితే కాటువెయ్యనన్నారీయన! బి. ఎ. సుబ్బారావును వేసింది కాటు కాదా! ఆ విషపు కాటువల్లనేగదా అంతటి బి. ఎ. ఎస్. సంస్థ కాలగర్భంలో కలిసిపోయింది? పవిగట్టుకని ఆలనాడు బి. ఎ. సుబ్బారావుగారి సక్కుబాయిలో నటిస్తానని ఒప్పుకుని కూడా చివరినిమిషంలో ఎన్నో లక్షలు ఖర్చైన తర్వాత "నేను చెయ్యను" అని కాటు వెయ్యలేదా యీయన? అక్కినేనికి ప్రత్యర్థిగా రామారావుగారు ఆలనాడు విజయా గార్డెన్స్‌లో జరిపిన సభలో రామారావును సమర్థిస్తూ "హియర్ హియర్" అనడమేగదా బి. ఎ. సుబ్బారావు చేసిన నేరం! "తురకాణ్ణి నాశనం చేస్తా"నని శపథం పట్టలేదా ఆయన? (శ్రీ సుబ్బారావు ప్రేమించి ఒక ముస్లిమ్ యువతిని కళ్యాణం చేసుకున్నారు) చేసిన శపథంమేరకే గదా నటిస్తానని చెప్పి చివరి నిమిషంలో గొంతు కోసి నవ్వులపాలు చేసింది? ఆతర్వాత తిరిగి కోలుకున్నారా సుబ్బారావు? కనుక బుసకొట్టడమే కాదు కాటువేసిన ఉదంతాలెన్నో వున్నాయి ఆయన జీవితంలో సాగింది గనుకా పైపైన వెలిగాడు గనుకా! కాగా బుసకొట్టడం కాటువెయ్యడం ఆయనకు అలవాటే. ఆయన పేరు నాగేశ్వరావు కావడం కారణం కాదు యీ 'విజయాల'కి! అప్పట్లో పరిశ్రమకు మకుటంలేని మహారాజు కావడం మాత్రమే! ఇప్పటికీ ఆ బుసలూ కాటువేసే నైజమూ అలాగే వున్నాయని ఆయనే చెప్తుంటే జాగ్రత్తపడవలసింది బుద్ధిలేని పరిశ్రమ మాత్రమే! పిరికితనాలు వెన్నాడుతున్న కొత్త హీరోలు మాత్రమే!

ఎవరు ఏది చెబితే అదంతా న్యూసే ననుకుంటూ పేజీలు నింపుకునే పత్రికలు వస్తున్న యీరోజుల్లో ప్రతి ఒక్కరి వాక్కుకీ స్థానం లభించేస్తోంది ఉచితానుచిత పరిజ్ఞానం గంగలో కలిసిపోయి!

తెలుగుతారల హిందీపిచ్చి!


తెలుగు హీరోయిన్లకు హిందీ తార కావాలన్న కోరిక తొలినుంచీ వున్నదే. గీతాంజలి హిందీలోకి వెళ్ళిందొకనాడు. కాంచన వెళ్ళింది. ఇప్పుడు మంజుల వెళ్ళింది. జమున వెళ్ళింది. శారద వెళ్ళింది. సరోజాదేవి వెళ్ళింది. చాలా మంది వెళ్ళారు. హిందీ చిత్రాల్లో నటించారు. హిందీలో స్థిరపడితే "వెధవతెలుగు చిత్రాలకు" గుడ్ బై కొట్టవచ్చుననుకున్నారు. కాని ఎవళ్ళూ నిలబడలేదక్కడ హేమమాలినీ వహీదాలు తప్పితే. అంతా రైట్ ఎబౌవ్ టర్న్ అని సిగ్గు భిడియాలు ఒడిలేసి తిరిగొచ్చినవాళ్ళే. ఆశవుండచ్చు. కాని దురాశ దెబ్బతీసింది చాలామందిని. ఇప్పుడు దీపకు తెలుగు ఫీల్డు అంతగా సరిపడంలేదు. శతృఘ్నసిన్హా ప్రోమిస్‌చేశాట్ట! తరచు వచ్చి దిగుతున్నాడు మద్రాసులో తనకు షూటింగులున్నా లేకపోయినా. ఆమెకు తన షూటింగులమీద కాన్‌సెన్ట్రేషన్ వచ్చింది. పరహారేళ్ళ పచ్చి పడుచు. వయస్సుకీ అనుభవాలకీ మించిన ఆశలు సహజం తారల్లో. కాకపోతే వాళ్ళ అమ్మల్లో. సిన్హా ఆమె నటిస్తున్న స్టూడియోలకే వచ్చేస్తున్నాడు ఎంత పిచ్చిలో పడాడో యేమోగాని! రాజును చూసిన కళ్ళతో మొగుణ్ణి చూస్తే ఏముంటుంది? శతృఘ్నసిన్హా ఆలంబన దొరికిన దీపకు

భరాటాలు

తెలుగు హీరోలుయెంత వీళ్ళ బ్రతుకు ఎంత? నిజమేమరి. దీప హిందీ తార కావాలనే కోరుకుందాం. అవుతుందా పిన్నా మాటనిలుపుకుంటావా అన్నదే ప్రశ్న. వెనక కిశోర్‌కుమార్ యిలగే తరచు మద్రాసుకు వచ్చేవాడు. రోజుకో తెలుగు తారకు ప్రోమిస్‌చేసేవాడు హిందీ తారను చేసేస్తానని. ఒకరోజు రాత్రి ఒక తార గదిలో వున్నాడు కాగడా శర్మ. 'రత్న' ఖచిత విగ్రహంలాటి గుబగుబలాడిపోయే సౌష్టవాలకు ప్రఖ్యాతి అప్పుడా తార. మాంచి మూడ్‌లోవున్న సమయంలో గణగణా మోగింది ప్రక్కనున్న వెధవ ఫోను. కాగడా శర్మ అందుకున్నాడు. "నేను కిశోర్ కుమార్" అన్నాడతడు. "ఏంచెయ్యమంటావ్" అన్నాడు శర్మ. "ఎవరు మీర"న్నాడు కిశోర్. "నీ బాబుని! ఫోన్ పెట్టెయ్యి చవటా! వేళాపాళాలేదా ఫోన్ చెయ్యడానికి?" అన్నాడు ఘాటుగా శర్మ "నేను జర్నలిష్టు"నంటూ! టక్కున పెట్టేశాడు కిశోర్! తర్వాత ఆ 'రత్న'ం బొంబాయి పోనూ పోయింది. వలిగి నలిగి రానూ వచ్చింది. అలాగే ఒకనాడు కృష్ణకుమారికూడా. "కభీ అంధేరా కభీ ఉజలా"లో నటించింది. తిరిగొచ్చేప్పటికి సారంపోయి రూపం మిగిలింది. దురాశలు పతనం చేస్తాయి తారల్ని. ఉన్నచోట దొరికింది అనుభవించి వున్నచోట పేరుతెచ్చుకుందుకు బదులు నవ్వులపాలౌతూ వుంటారు "నాకు హిందీలో అరడజను చిత్రాలొచ్చేశాయి" అని చెప్పుకుంటూ! చివరికాచిత్రాలు విచిత్రాలుగానూ ఆరోగ్యం చెత్తగానే మిగిలిపోయాయి. దీప యిప్పుడున్నస్థితిని నమ్ముకుంటేచాలు హాయిగా తెచ్చుకోవచ్చు పేరు ప్రఖ్యాతులు. కోరమాండల్ హోటల్లో శతృఘ్న సిన్హా ప్రోమిస్‌లూ కూడు పెట్టవు. పేరు తేవు!

ఎవరిది ప్రతిభ? ఏది టేలంట్?

ఆర్నెల్లక్రితం అనుకోలేదు సంజీవ రెడ్డిగారు తను ఇండియాకి ప్రెసిడెంటు నౌతానని. ఇందిరాగాంధీ ఎన్నికలు జరుపుతుందనిగాని, ఆ ఎన్నికల్లో పార్లమెంటుకు గెలుస్తాననిగాని, గెలిచినా ప్రెసిడెంటు అవుతాననిగాని అనుకుని వుండడాయన. కనీసం వూహించికూడా వుండరు. ఊహలకు అవకాశమే లేదు గదా మరి! అటువంటి పరిస్థితుల్లో ఆంధ్రదేశం మొత్తంమీద తను ఒక్కడే గెలిచాడు ఏకాకిగా జనతా తరఫున! అదృష్టం అకస్మాత్తుగా కలిసొచ్చి స్పీకర్నుచేసింది. రాజయోగం నెత్తిమీద కూర్చుని ప్రెసిడెంటును చేసింది. నిన్న మొన్నటిదాకా అంత వెలుగు వెలిగిన శ్రీమతి ఇందిరా గాంధీ ఏమైందిప్పుడు! ఎవరైనా వూహించారా ఆర్నెల్లక్రితం ఆమెకింత మహాశని రానున్నదని? ఎన్నికలు ఎనౌన్స్ చెయ్యడంతోనే తను మునిగిపోయానని కనీసం అప్పట్లో అనుకోగలిగిందా ఆమె? జలంధర సమస్త ద్వీపాన్నీ అరివీర భయంకరంగా అహరహం 'హరికెన్'లా చుట్టగలిగిన అంతటి అదృష్టవంతురాలు యిప్పుడు 'నిట్టింగ్'లో పడింది మహా దారుణమైన కలత మరచిపోవడానికి. యోగుల్నీ సాధుపుంగవుల్నీ సందర్శించుకుంటోంది. ఇటీవలనే ఆనందమాయీ మానుచూడడానికి పుత్ర పౌత్ర సహితంగా బదరీనాథ్ యాత్రకూడా చేసి వచ్చింది. ఢిల్లీనుంచి ఒక చిన్నసైజు బస్సు మాట్లాడుకుంది. సంజయ్ డ్రైవ్ చేస్తున్నాడు. దార్లో టైరు పంచర్ అయిపోయింది. వేరే మనిషి లేడు సాయానికి. బస్సును తాముగా ఒక చెట్టు క్రిందకు తోసుకున్నారు. సంజయ్ పంచరైన చక్రాన్ని తీసి పైనపారేసి స్టెప్నీ అరేంజ్ చేశాడు. చేతుల మసి కాగితంతో తుడుచుకున్నాడు. చుట్టూ వందమందిచేరారు. అయ్యో పాత ప్రధానమంత్రే అన్నభావంగాని సాయంచెయ్యాలన్న ఉద్దేశంగాని ఒక్కరిలో కూడా రగల్లేదు! ఇంతకంటె ఏ రీజనుకావాలి శని ప్రభావానికి? సంజీవరెడ్డి ప్రతిభ కారణంగా ప్రెసిడెంటు ఆయాడా? ఇందిరాగాంధీ ప్రతిభ లోపించి పతనమైందా? ఏదీ కాదు. మనుషుల ప్రతిభలూ పతనాలూ వాళ్ళవి కావు. ఏదో శక్తి వెనకవుండి ముందుకు తోసేసినంతవరకూ తమ ప్రతిభ అని చెప్పుకుంటారు. ఆ శక్తే క్రింద పారేసి శనిగామారి మీద కూర్చుంటే అప్పుడంటారు "విధి" అని! ఆ జ్ఞానం ముందుగా ఏడవదు! కడారు నాగభూషణం గారు రోజూ లక్షరూపాయలకు చెక్కుల మీద సంతకం పెట్టేవారు. హీనస్థితి వచ్చి అస్తమించిన రోజున నలుగురు లేరు ప్రక్కన! సుందర్లాల్‌నహతాకీ రాజేంద్రప్రసాద్‌కీ పేకాడినా మిగిలిపోతుంది అడ్డంగా. పేకాడ్డానికి తెలివితేటలా కావలసింది? ముక్కలు! అవి సరిగ్గా కలిస్తే ఆట అదే గెలుస్తుంది! అయితే అదంతా ప్రతిభ అనుకోవడం మానవనైజం! తుకారాం హిట్టయింది. క్షేత్రయ్య ఎందుకు ఫ్లాప్ అయిందట? అన్నీ యిలాగే వుంటాయి ఆలోచిస్తే. సినిమా వాళ్ళది మరీ నడిమంత్రపుసిరి. (చాలామందికి బాబూ) అది వున్నంతవరకూ ఎగిరెగెరి పడతారు గాలికి లేచి మీదపడే ఎంగిలి స్తరాకుల్లా!



డింపేసి టాటా చెబుతున్నాడా ఎక్కించుకుని ఏ సవేరాకో పట్టుకుపోనున్నాడా అన్నది తెలియడంలేదిక్కడ! కారున్నవాడికి కాస్ట్లీ హోటల్ రూము కష్టంకాదీరోజుల్లో. ఎన్నాళ్ళు ఎవరితో ఎలా తిరిగినా ఆడపిల్లకి ఏదీరాని సాధనాలొచ్చేశాయి ఫామ్లీ ప్లానింగ్ పేరుతో! "ఇంద్ర ధనుస్సు"లో కృష్ణ శారద!

గురివింద గింజా నీ నలుపు నువ్వు చూసుకో!

జూలై 15 లోగా భారత ప్రభుత్వం ఫిలిం పరిశ్రమమీద విధించిన అదనం ఎక్సైజు సుంకాన్ని విత్‌డ్రా చేసుకోకపోతే దేశవ్యాప్తంగా ఫిలిం పరిశ్రమ ఆందోళన లేవదీస్తుందట! అంతవరకూ దేశం మొత్తంమీద చిత్రాల విడుదలలు నిలిచిపోయాయి. కొత్తగా విధించబడ్డ యీ సుంకం నిర్మాతల కనీసపు "ఊపిరి"ని కూడా తోడేస్తోందన్నది యదార్థం. నిర్మాత నాశనమైతే పరిశ్రమ వుండదు. అంతవరకూ నిజం. ఒక చిత్రం విజయవంతమైతే ఎంతలాభం వస్తుందని వూహిస్తామో అంతా ముందుగా ప్రభుత్వానికి కట్టెయ్యాలి యీకొత్త సుంకం విధింపు దృష్ట్యా. అంటే ఏచిత్రానికైనా కొద్దో గొప్పో అదృష్టవశాత్తూ కాస్త లాభం మిగులుతుందనుకుంటే అది నిర్మాతకు దక్కదు. ఇంక చిత్రం ఫ్లాపైతే ఆనిర్మాత బ్రతుకేమిటి? కాగా ఫిలిం పరిశ్రమ ఆందోళన సహజం. న్యాయం. ప్రభుత్వం అర్ధరహితంగా కనీసపుసానుభూతి లేకుండా విధించింది యీ సుంకాన్ని. తిరిగి సవరించుకోవలసిందే. తప్పదు. కాని సవరించుకుంటుందాఅన్నదే సమస్య. అస్మదాదుల దృష్టిలో ప్రభుత్వం దారికి వస్తుందన్న నమ్మకంలేదు. జనతా మంత్రులకు చాలామందికి ఫిలిం పరిశ్రమలోని మంచిచెడ్డల్ని గురించి బాగా తెలుసు. ఒక్కొక్క నిర్మాత తారలకు ఎంతెంత బ్లాక్‌మనీ యిస్తున్నాడో అదంతా ఎక్కణ్ణుంచి వస్తోందో అన్నీ తెలుసు. కనుకనే యీ పక్కదారి తొక్కింది ప్రభుత్వ [illegible] నిండుగా వుండేందుకు. ప్రభుత్వాన్ని విమర్శించే నిర్మాతలూ, ముఖ్యంగా నిర్మాతలుగా మారిన లక్షలాదీ బ్లాక్‌మనీ సంపాదించేతారలూ తమ నేరాన్ని తాము అంగీకరించగలిగితే కేవలం ప్రభుత్వాన్ని మాత్రమే తిట్టరు. జి.పి. సిప్పీ మొన్నటిదాకా సంజయ్‌కీ శుక్లాకీ "డాఫర్"గా వ్యవహరించాడు తన "షోలే" పెన్సారు కత్తెర వాతబడకుండా విడుదల చేసుకుందుకుగాను. రాజ్‌కపూర్ అలనాడు శుక్లాను "ప్యాసే"కు ఆహ్వానించి ఆయన సత్కార కార్యక్రమాలను "స్వయంగా" చూసుకోవలసిందిగా తన హీరోయిన్ జీనత్ అమాన్‌కు అప్పజెప్పాడు! లక్షలకు లక్షలు గడిస్తూ మరిన్ని లక్షల్ని గడించుకుందుకుగాను ప్రముఖాతి ప్రముఖులుకూడా చివరికి డాఫర్లుగా తయారై కూర్చున్నారు. వీళ్ళమీద కొత్తసుంకం విధిస్తే యిది ప్రజావ్యతిరేక ప్రభుత్వం, పరిశ్రమమీద సానుభూతిలేని ప్రభుత్వం అని విరుచుకుపడుతోంది పరిశ్రమ! జనతా అధికారంలోకి వచ్చివుండకపోతే, శుక్లాయే అధికారంలో వుండివుంటే, సంజయ్‌గాంధీ నేటికీ ఆకాశోన్నతంగా కనిపిస్తూ వుండివుంటే ఏంచేసేది యీ పరిశ్రమ? కొత్త సుంకాలువుండేవికావు గాని మరెంతమంది ప్రముఖులు ఎంతమందితారల్ని "ఎరగా" వేసి కార్లలో పంపివుండేవారు? ఫిలిం పీపుల్ ఏదైనా చెయ్యగలరు, ఎలాగైనా సంపాదించగలరు ఏదోవనైనా బ్రతగ్గలరు అన్నభావం ప్రజల్లోనూ ప్రభుత్వంలోనూ కూడా ఏర్పడిపోయిందిప్పుడు. అనేకానేక పత్రికలు ప్రచురిస్తున్న "ఎమర్జన్సీకథలు" చదువుకుంటే యింకా ఫిలిం పరిశ్రమ (చాలావరకూ) తనకు ఒక వ్యక్తిత్వం ఔన్నత్యం వుందనే అనుకుంటోందా!!

ఎడిటర్స్ మెయిల్

ప్రేమ్‌చంద్—తణుకు

తాయ్ బెరిల్లీలో కాంగ్రెస్ గెలిచింది. ఏమంటారు దీనికి?

పిరికి వారికి పీడ కలలు సహజం! వస్తూంటాయి. కంగారు పడకండి!

జయచిత్ర సింగపూర్ వెడుతోందట?

ప్రతినెలా ఎవరో కొందరు తారలు వెళ్ళి వస్తూనే వున్నారు. యీ మధ్య మద్రాసుడాక్టర్లు కొత్తరకం జబ్బు పసిగట్టారు యిక్కడి పురుష పుంగవుల్లో. పాపం, జయచిత్ర నాకు వచ్చిన జబ్బున్నపిల్ల! ఆమె ఎందుకు వెడుతోందో అది నాకు తెలియదు!

వెళ్ళులో సంతృప్తి అన్నది మనం అనుకోవడంలో వుంటుంది. అంతే. కరక్టే నంటారా?

మీ సంతృప్తిని గురించి మీరు అనుకోవడంలో వుండదు. అపోజిషన్ పార్టీ అనుకుందా లేదా అది ముఖ్యం. ఆపార్టీ "యింకచాలు" అనేంతవరకూ మీ సంతృప్తి శుద్ధ భోగస్!

దీపాలు తీసేస్తే రంభ అయినా ఒకటే కత్తమ్మ అయినా ఒక్కటే అన్నారు. అదేమో నాకు తెలియదుగాని మంచం కోడు తగిలి కాలు చిట్లిపోలేదా మీ కెవ్వరూ?

అది జరగలేదుగాని ఆ చీకట్లో చిందులాటలో కాల్లో ఏదో కొబ్బరి చిప్పలాటిది గుచ్చుకుంది. లైటు వేసి చూస్తే పాపం అది ఆమె మంచి నేను తీసి పారేసిన బ్రాషియర్!!

సావిత్రి మహానటి. మరి వాణిశ్రీ?

సావిత్రి వంటి నటి!

కన్యాకుల్కంలోని బుచ్చెమ్మలాటి యంగ్ విడో ఎదురైతే మీరేం చేస్తారు?

బొట్టూ కాటుకా పెట్టి, చక్కగా జడ వేయించి తలదిండులాటి సిగ



బాబోయ్ నావల్లకాదు నువ్వేదీ తీసిపారెయ్యొద్దు యీరోజుకి ఒదిలెయ్ అన్నట్టుగా వుంది చలం పట్టు. సినిమాల్లోకి కొత్తగా అడుగు పెట్టినప్పటికంటె యిప్పుడు చక్కగా గున్నమావిలా పుంజుకుంది ప్రభ విగ్రహాన్ని. చలం సంగతి దేవుడెరుగ్గాని మనకది చెప్పడానికే యీ షాట్ తీసివుంటారు "అదృష్టవంతురాలు" నిర్మాతలు! ఎలాకాదంటాం సైజుకితగ్గ సరుకు కనిపిస్తుంటే!

చుట్టించి, బొగడ పూల దండొకటి దట్టంగా చుట్టి, నాయుడుహాలు బ్రేసరీ వేయించి, దాని మీద పల్చటి పట్టు బ్లౌజొకటి ధరింపజేసి,పట్టువోణీ పట్టులంగా వేయించి, కాస్సేపు చూసి చూసి తడిమితడిమి చివరికి విప్పించి విసిరిపారేస్తాను దూరంగా. అంతచేస్తే తప్ప గడ్డకట్టుకు పోయిన యూత్ బ్లడ్ జరజరా ప్రవహించదా నరాల్లో! సైకలాజికల్‌గా స్థంభించి పోయుంటుంది!!

అమెరికా అమ్మాయితో తారాపథానికెగిరి కూర్చున్న యీ సింగీతం శ్రీనివాసరావు ఎవరు?

పైకి కనబడని అహంకారాన్ని పీకల దాకా పెంచుకున్న సాత్విక స్వభావి! ఒకప్పుడు (సీతి నిజాయితీకి అను కుంటా) ఎదురొచ్చి థ్యాంక్స్ చెప్పిన యీమనిషి యీమధ్య తన స్థానాన్ని పెంచుకోవడం కోసం చూసి కూడా చూడనట్టు తప్పించుకుని తిరగడం నేర్చుకున్నాడు! దాసరి మెరుగు. మనస్సులో మలినం వుండదు!!

రాజబాబూ పద్మనాభం తీసిన చిత్రాల ఫెయిల్యూర్‌కూ రామలింగయ్య చిత్రాల విజయాలకీ కారణం?

రాజుబాబూ పద్మనాభం సినిమాలు తియ్యకుండానే బాగా ఖర్చు పెడతారు. సినిమాలు తీస్తే చెప్పాలా? పక్కా సోషలిజం తెలుసు వాళ్ళకి. రామలింగయ్యకు తన చుట్టూ తనకాఫీ సంగతే తెలుసు. బయటి ప్రపంచంలో వడ్డీ వ్యాపారం చేసేవాళ్ళూ సినిమాప్రపంచంలో కాసీ ఖర్చు పెట్టని వాళ్ళూ మాత్రమే బాగుంటారు!

చైతన్యానికి గుర్తు ఏమిటి?

దొరికిన దాన్ని నోరునొక్కి పారేసైనా

సినిసూత్రాలు

—ప్రేమ్‌చంద్

- కోరికలు చిన్న పిల్లల్లాంటివి. ఇట్టే మేల్కొంటాయి. అట్టేనిద్రపోతాయి.
- ఇల్యూషన్ మనిషికి అవసరం. అది లేనివాడు మనిష మరీ మరమనిషి అవుతాడు. ఆ జీవితం ఎక్కాల పుస్తకంలా నిస్సారంగా వుంటుంది.
- ఈ జీవన యాత్రలోని ఫాటిగ్ మర్చిపోవటానికి ఒకటే దారి—సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ అయిన లేడీని గురించి ఆలోచించటం—
- మగవాడి బలహీనత ఆడదాని అధికారానికి ఆస్కారమిస్తుంది. ఆడది హాయిగా పడే బాధ మగవాడికి స్వర్గపు అంచులు చూపిస్తుంది. ఇది సృష్టి రహస్యం.యువతీ యువకుల ప్రణయ రహస్యం. యుగయుగాల నుంచీ మారని నిత్యసత్యం.
- పాతివ్రత్యం మగవాడికి అక్కర్లేదు. చెడ తిరిగితే మగవాణ్ణి"రసికుడు"అన్న లోకమే ఆడదాన్ని 'కులట' అంటుంది.

జీవితం చిన్నది. యౌవ్వనం ఇంకా చిన్నది. అందులో తనివితీరా జుర్రుకునే కోడెవయసుకాలం మరీ చిన్నది.

- శారీరకానందం నుంచే 'ప్రేమ' పుడుతుంది. స్థిమితపడ్డ తరితీపుల్లోంచే అమరాగపు తటిల్లతలు మెరుస్తాయి.
- ఆశలు పెంచుకుంటూ ఆనందాన్ని నంచుకుంటూ కష్టాల కషాయాన్ని తాగెయ్యాలి.
- సుఖానికి షార్ట్‌కట్ వెతుక్కోవడం మానవ నైజం.
- ఆశలు ఆశయాలు ఆత్మీయతలు అనురాగాలు ఆశువులు ఆనందపు టంచులూ అన్నీ కలగాపులగంగా కలిపిపెట్టిన షీరాన్నమే జీవితం.
- భోగాల మీద మోజు కరిగేకే కదా విరాగి అయ్యేది రాగి—
- ఎవరూ ఎల్లకాలం కలిసివుండలేరు. ఎవరూ ఎల్లకాలం ఒంటరిగానూ వుండలేరు.
- ఒకరి ఉబలాటం ఒక్కొక్కప్పుడు ఇంకొకరికి ప్రాణ సంకటం కావచ్చు.
- కోరుకున్నది దొరక్కపోతే దొరికిన దానిలోనే కోరుకున్నదాన్ని చూసుకుని చెమట్లు పట్టించటం తెలివైన వాళ్ళ పని.
- ఒకరిమీద అభిమానమన్నది ఇంకొళ్ళ మీదఅసూయ/దేషం)లేకపోతేకలగదు
- పిల్లలూ దేవుడూ చల్లనివారే అని మనం అనుకున్నా నిర్మాతలు కూడా అనుకోవాలిగా! అంతవరకూ బాలల చిత్రాలురావు. అందుకే వాళ్ళు 'A' సర్టిఫికెట్టు చిత్రాలే చూడాలి.
- కాశీ మజిలీలోని రాజకుమారుని కథలా అద్భుతంగా వుండదు జీవితం. సగం కాలి ఆరిపోయిన శవంలా కంపు కొడుతూవుంటుంది—
- మనిషికి కావలసింది మానవత్వం. తన మనిషలో ఆడది చూసేది "మగతనం"
- దంపినమ్మకి బొక్కిందే కూడు. అవసరానికి దొరికిందే రంభ—
- సంప్రదింపులు యుద్ధాలు ఒప్పందాలు శాంతి బావుటాలు దేశాల సరిహద్దుల్లోనే కాదు పడకగదుల్లోనూ జరుగుతాయి.

[ఈఆణిముత్యాల్లాటినిత్యసత్యాలమీదఎంత వద్దనుకున్నా కాగడాశర్మప్రభావం పడింది. నన్నింతగా ప్రభావితుని చేసిన కాగడా శర్మకు కృతజతలతో —ప్రేమ్‌చంద్]

ఎడిటర్స్ మెయిల్

సరే ఒక విసురు విసిరి ఒక వూపువూపి కిందకు విసిరేసి మీదకు ఉరికెయ్యడం. చైతన్యం వున్నవాడు చూస్తూ వూరుకోలేడు. కూర్చోలేడు. చైతన్యం లేని వాజమ్మల దృష్టిలో అది "అవినీతి!"

బాపిరాజు శశిరేఖ, దేవులపల్లి ఊర్వశి, నండూరి ఎంకి, అప్పారావుగారి 'మధుర వాణి' వీరిలో మీకెవరు వచ్చారు? కారణం?

ఆడదన్న తర్వాత కాస్త చమత్కారమూ, కాసిని పోలిటిక్సూ, ఓవిసురు విసరగలగడం, విసిరించుకో గల నేర్పుండడం యివన్నీ ముఖ్యం. కింద పడుండడమేగాదు అవసరాన్ని బట్టి కాస్త పైకి దేకగలిగిన చొరవా కాంక్ష కూడా తగులడాలి శృంగారమన్న తర్వాత. మధురవాణి బుర్రా ఒళ్ళూ కూడా నచ్చాయి నాకు. అచ్చు మా కాకినాడ రాధ. రాత్రి ఎనిమిది గంటలకు మొదటి గ్లాసు ముట్టుకుంటే తెల్లారి ఆరున్నర దాకా ఏంచేశామో చేసుకున్నామో తెలియనివ్వలేదు. జయప్రకాష్ నుంచి జయంతి పొగసులు దాకా మాట్లాడింది మధ్య మధ్య యింట్రవెల్స్‌లో!!

దొంగరాముడు తర్వాత డి. వి. నరసరాజు మళ్ళీ అలాటి సినేరియో వ్రాయలేకపోయారు. కారణం?

అప్పట్లో యీ నాగేశ్వర్రావులు నరసరాజు లాటి రచయితలకు సహకరించేవారు తమ గొప్ప తమకు తెలియక! ఇప్పటి నరసరాజులు హీరోలకి మాత్రమే సహకరిస్తున్నారు కథకు మూడు నామాలు ముచ్చటగా తగలేసి!

సువిశాలమైన సుందర సౌష్టవాల్లో నలిగి ములిగే వాళ్ళకి బొజ్జ వస్తుందన్నది యూనివర్సల్ లా. మరి మీకెందుకు బొజ్జ రాలేదు?

ఆ మధ్య వచ్చింది కొంత. అక్కినేని రెండు మూడు సార్లు పట్టుకుని బాగా పెరిగిందే అన్నారు! కొంత మంది దృష్టిమంచిదికాదు. అంతటితో వెవక్కిపోయింది కృష్ణకుమారి బ్రతుకులా!

శ్రీవిద్య ఆకర్షణే ఆకర్షణ. ఏదో డివైన్ థ్రిల్ వుంది ఆమెలో. కాదనగలరా?

అవునంటే వచ్చి మీద పడింది గనుకనా, ఎందుకు చెప్పండి మనకు పనికిరాని ప్రతి చింతపండు గురించి మన యోగ్యతా పత్రాలు? తణుకులోనే దొరికింది ఆమాత్రం సరుకు ఓ రోజున తోట సుబ్బారావుగార్ని ఒదిలించుకుని రిక్షావాణ్ణి వెంటేసుకుని గాలిస్తే!!



జరుగుతున్న కథేదో మధ్యలో ఆపేసి కాసిని కబుర్లు చెప్పి మళ్ళీ కథ నడపడం అన్న చాకచక్యం కొందరి మగాళ్ళకే వుంటుంది. ఆడపిల్ల అపరిమితంగా అభిమానిస్తుందలాటి వాళ్ళని. "ఎదురులేని రాముడు"లో చూడచ్చు భారతి అభిమానాన్ని విష్ణువర్ధన్ ఎందుకింతగా చూరగొనగలిగాడో ఎంతసేపు యీ నిగ్రహాన్ని ప్రదర్శించగలడో!

జల్లిపల్లి కృష్ణారావు—గుంటూరు

శర్మగారూ! కొంప ముంచేసింది దీప కూడా! సినిమాల్లోకి రావడానికి ముందు తనుకూడా డాక్టర్ కావాలనే అనుకుందట. సినిమాతారకున్న సంపాదనుంటుందా డాక్టర్‌కు? కనీసం తారకున్న స్టేటస్ లభిస్తుందా?

అలాటి అన్‌రికగ్నైజ్డు ప్రొఫెషన్‌కు పోవాలనుకుని అదృష్ట వశాత్తూ యిటొచ్చానని చెప్పడమే ఆమాటల్లో ఉద్దేశం. తెల్లారితే డాక్టర్లు లేకపోతే బ్రతకలేరు యీ తారలు. ఇరవై నాలుగ్గంటలూ వాళ్ళనే ఆడిపోసుకుంకుంటారు. డాక్టర్లకు బుద్ధీ పౌరుషమూ వుంటే విశ్వాస హీనులకు వైద్యం చెయ్యకూడదు. పైన పట్టు పావడాలూ లోపల మేడి పళ్ళూ! ఏమిట్ట స్టేటస్ కొందరికున్నది?!

ఒమనిషీ తిరిగిచూడులో విజయను చూశాక నిద్రపట్టడంలేదా మీకు?!!

నిజంగా! ఎంత బక్క చిక్కినట్టున్నా ఆ పొడుగూ ఆ లూజులూ అంటే నాకెంతో యిష్టం! పొడుగులో కాస్త నాజూకుతనమూ ఆ నాజూకుతనానికి తగ్గట్టు కొంచెం కొంచెం లూజులూజు ఎత్తులూ అంటే పడి చావాలి చేవ వున్న మగాడు. మూడు రౌండ్లు కొట్టాక మంచం విరిగినా గోడ అడ్డొచ్చినా అది ఆమె తప్పుకాదు! నేను చెప్పగలను!!

ఇన్నాళ్ళుగా పత్రికారంగంలో వెలిగిపోతున్నారుగదా, ఏమన్నా కారూగీరూ కొన్నారా లేదా?

దొరికిన దాన్ని పట్టుకుని ఎక్కడం, వాళ్ళ అవసరాలు తీరిపోయాక దిగమని చెప్పి చక్కాపోవడం ఎన్నో చూశాను యింతకాలంగా. సొంతానికొకటి అవసరమని పించలేదు!

మొన్న మీ మంజులను రాజబాబు రేప్ చేసినట్టు కలవచ్చింది. నిజమేనా?

మా మంజుల అయివుండదు. కాకినాడ మంజుల అయుంటుంది. ఆమెను రేప్ చెయ్యవలసిన ఖర్మెందుకొస్తుందబ్బా—ఆమెకూతుర్నే గదా హీరోయిన్‌గా వేసుకున్నాడు తన సొంత చిత్రంలో!

మీ మంజుల మొదళ్లా సుబ్బలక్ష్మి చివళ్ళా ఎందుకూ పనికిరావు శ్రీవిద్య కళ్ళముందు. ఒప్పుకుంటారా?

ఛా ఛా! నేనెందు కొప్పుకుంటాను! మీద పడేప్పటికి మూసుకునే కళ్ళతో పనేమిట్ట మనకి—చూసి సంతోషించే అల్ప సంతృప్తి తప్పితే! కళ్ళూ వీపూ ఆకర్షిస్తాయేతప్ప అసలు కథకు ఉపకరిస్తాయా మీ దురాశతప్పితే!

ఈ జనతా ప్రభుత్వంలోనైనా వస్తుందా జమునకు పద్మశ్రీ?

జనతావాళ్ళకు ఆడవాళ్ళమీద కాన్‌సెంట్రేషనుండదు. అందరూ మూడు దశాబ్దాలుగా మొరిగి మొరిగి ఓపికలు పోగొట్టుకున్న వాళ్ళే. పైగా వీళ్ళలో సర్వోదయా లీడర్సు కలిసారు మన ఖర్మ వశాత్తూ! వాళ్ళు తాగరు తినరు అనుభవించరు, మన్ని తాగ నివ్వరు తిననివ్వరు అనుభవించనియ్యరు! జమునకిప్పట్లో అలాటి ఘోర విపత్తేదీ రాదు!!

కె. ఎస్. రావు—రాజోలు

మద్రాసు గవర్నరు ప్రభుదాస్ పట్వారీకి మీరు ప్రొహిబిషన్ పట్వారీ అనిపేరు పెట్టారు. నవ్వుకున్నాం. ఆయన కెవరో యింకొకరు సాయం వచ్చారట రవి శంకర్ మహరాజ్ అని ఓ తొంభై నాలుగేళ్ళాయన ప్రొహిబిషన్ను మరింత పటిష్టం చెయ్యడానికి? ఎవరు యీ రవిశంకర్?

ఎప్పుడూ వినలేదు నేనుకూడా యీ పేరు. ఈయన కూడా సర్వోదయ లీడరేనట! ఈ వయస్సు మళ్ళిన దొంగ నక్కల్ని చూసిన తర్వాత నాకు జయప్రకాష్ మీద కూడా అనుమానం ఏర్పడింది. పట్వారీ తండ్రి మహాత్మాగాంధీకి ఆర్థిక సహాయం చేశారట ఆకాలంలో. పట్వారీలూ రవిశంకర్లూ కాలకింకర్లూ వంటి పెద్దలు ఎంత మందున్నారో జయప్రకాష్ వెనకాల అనిపించింది వీళ్ళను చూశాక! జనతా అధికారంలోకి వచ్చింది గనుక పొందిన ఫలితాలకు ప్రతిఫలా లందిస్తున్నా రిప్పుడు జయప్రకాష్!!

జనతా ప్రభుత్వం మూలిగే నక్కలాటి ఫిలిం పరిశ్రమ నెత్తిమీద మరో తాటికాయ విసిరిందట "లెవీ" పెంచిపారేసి? ఏం? తారలకివ్వడం లేదూ లక్షలకు లక్షలు బ్లాక్‌లో యీ నిర్మాతలు? జనతా కిస్తే ముప్పేమొచ్చిందట?! ఈ పన్నుల బెడదతో ఫిలిం పరిశ్రమ మూలబడిపోతుందని పిస్తోంది. మూలపడిపోతే మీరేం చేస్తారు?

బ్రతికుంది ఉద్ధరించింది గనుకనా దిన పత్రికల్ని తప్పితే చిన్నపత్రికల్ని? ఇక్కడ విశ్వాస హీనంగా ప్రవర్తించినవాళ్ళు అక్కడ దెబ్బ తినక తప్పదు రెట్టికి రెట్టింపు! ఏ ప్రభుత్వాలు ఎన్ని చేసినా యీ పరిశ్రమ చచ్చిపోదు. వరి చేనులో కలుపు మొక్కలా పెరుగుతూనే వుంటుంది!!

బి. కె. సుధాకర్—హిందూపూర్

జేబుదొంగలో కనుపించిన శోభన్‌బాబు

(తరువాయి 11వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

చిట్టిబాబు—మద్రాసు

నాకు ఏ ఆడదాన్ని చూసినా ఆశ కలుగుతోంది. ఎందువల్ల నంటారు ?

ఆమధ్య మీలాగే ఒక స్నేహితుడు వచ్చి అరుణాలో దిగాడు. పక్క రూములో ప్రభంధకన్యలాటి రంభనొకదాన్ని చూశాడు. నాకాశగావుంది నాకాశగావుంది అంటూ తెగ కుళ్ళిపోయాడు మూడు రోజులు. ఓ ట్రిక్ చేసి ఆ పిల్లను లోపలకు లాగాం మొత్తంమీద. "చీర ఖరాబు చేశాడు ఛండాలం! సరుకు తక్కువ ఆశలెక్కువ" అంది తిట్టుకుంటూ చీర కట్టుకుంటూ. నవ్వలేక చచ్చాను. ఆశ కాదు బాబూ ముఖ్యం అర్ధగంటైనా సంతృప్తి పరచగలిగిన శక్తి !!

పేరకం హరగోపాలరావు—విజయవాడ

ఎప్పుడైనా ఏ తారైనా పిల్చి బర్తుడే కేక్ నోట్లో పెట్టిందా ?

ఈమధ్యనే పెట్టబోయిందొకామె. చెయ్యి శుభ్రంగా కడుక్కురమ్మంటే చిన్నబుచ్చుకుంది "నలుగుర్లో అలా అనచ్చునా ?" అంటూ !

రామారావుగారు మళ్ళీ విపరీతంగా విజృంభించారే ?

ఆయనకాదు విజృంభించింది.కాలం! అది తిన్నగా వుండదు. సరిగ్గా నడవదు !!

పి. శంకర్—ఏలూరు

శోభన్‌బాబు "కన్నుల పండుగ"లో కె. ఆర్. విజయతో కలిసి నటించాడు గదా ! మరి "నాకథానాయికల" శీర్షికలో ఆమెను గురించి వ్రాయలేదేమి ?

సెలయేటి జలకాలు వేరు, సముద్ర మధనాలు వేరు. అందరూ అన్నీ చెయ్యలేరు. భయపడి వుంటాడు యింటికెళ్ళడానికీ షేక్‌హేండిచ్చి "ఎందుచేప" నోట్లో పెట్టుకుందుకూ!


ప్రభాకరరెడ్డి ఏమంటారిప్పుడు జమున గొడవ చూసి ? ఆయనేకదా అధ్యక్షుడు తారల సంఘానికి ?

ఏదో చెబుదామని వచ్చారు ఒక ఉదయం నా దగ్గరకు. మళ్ళీ సాయంత్రం వచ్చి పూర్తిగా చెబుతానన్నారు. సాయంత్రం విరోచనాలౌతున్నట్టుగా కబురు చేశారు. తగ్గేవుంటాయి. కాని మళ్ళీ రాలేదు !

కండికట్ల ప్రభాకర్—జనగామ

ప్రేమించి పెళ్ళి చేసుకోవాలని నాకు పెద్ద ఆశ. కాని నన్ను ప్రేమించే పిల్ల దొరకలేదు. ఏం చెయ్యమంటారు ?

ప్రేమించి పెళ్ళిచేసుకున్న వాళ్ళందరూ సుఖపడ్డం లేదు. అయిన వాళ్ళు చేసిన పిల్లను పెళ్ళాడి ప్రేమించండి



ఇంట్లో యింకెవరూలేరు. అమ్మాయి చూపులో యిన్విటేషన్ కార్డు కనిపిస్తోంది. విగ్రహంలో కోటి జలపాతాలు హోరుమంటున్నాయి. ఎంత ఆలోచించుకున్నా కొంచెంసేపే ఆలోచించ గలడు మగవాడు. మీదకు లాక్కుని క్రింద పారేస్తే తర్వాత గోడ అడ్డొస్తే అది ఎవరితప్పూకాదు ! శ్రీ చరణ చిత్రవారి "చరిత్రహీనులు"లో చంద్రమోహన్ జయంతి....కాదుకాదు దీప !ఫెళఫెళ్ళాడే వితంతువు యింట్లో అద్దెకు చేరగలిగిన బ్రహ్మచారిదే అదృష్టం !

అదీ చేతగాకపోతే ఒదిలెయ్యండి— మరొకడు ప్రేమిస్తాడు ! ఇలాటి ప్రశ్నలకు జవాబు లుండవు !

కె. వి. రమణరావు—జైపూర్

నా పెళ్ళికి శుభలేఖ పంపించాను. ప్రశ్నలు జవాబుల్లో ఆశీర్వదించారు. సంతోషం. కాని రమణరావుకు బదులు నాపేరు రామారావు అని వేశారు. మా పక్కింటి సరళా ఎదురింటి వాసవీ చదివి శర్మగారు మందు కొట్టి పేరు మరచిపోయారా అని అడిగారు. మీ జవాబు ?

మందు కొడితే కొన్ని మరచిపోక తప్పదన్న సత్యసూక్తి సరళకూ వాసవికీ కూడా తెలుసన్నమాట ! కంగ్రాట్యులేషన్స్ మీకు ? హాయిగా వుండక పెళ్ళెందుకు చేసుకున్నట్టు? నేనైతే ప్రస్తుతానికి చేసుకోను !!

మా సీతాలక్ష్మి కావేరి మీఫొటో కావాలంటున్నారు. పంపించగలరా ?

అసంభవం ! అంతగా కావాలంటే వాళ్ళని యిక్కడికి పంపించండి. ఎన్ని కావాలో ఏ పోజుల్లో కావాలో అన్నీ కొట్టి చేతికిచ్చి పంపించేస్తాను. కొన్ని నెల తిరక్కుండా గుడ్లుపెడతాయని కూడా చెప్పండి !

మా జైపూర్ ప్రాంతంలో హలం వారం రోజుల నుంచి షూటింగుల్లో పాల్గొంటోంది, తెలుసా ?

తెలియలేదు. కాని వూహించాను మీ ప్రాంతానికే వచ్చివుంటుందని చట్టకంపును బట్టి !!

సి. హెచ్. కృష్ణమాచారి—సత్తుపల్లి

తను తప్ప మరో ప్రపంచం తెలియని అమాయకతతో కూడిన మగతనాన్ని !

ఈ మధ్య మీ రాతల్లో కొత్తదనం కరువైంది. మీ జవాబు ?

అసలు కొత్తదన్నదేదీ యీ సృష్టిలో లేదు. అదే సముద్రం అలాగే ఎగురుతోంది. అవే కొండలు అలాగే నిలబడి వున్నాయి. అవే ఆడతనాలు అలాగే ఎదుగుతున్నాయి తగ్గుతున్నాయి. అవే మగతనాలు కూడా అలాగే లేస్తున్నాయి పడుకుంటున్నాయి. ఇటుదాన్ని అటుత్రిప్పి అటుకంటె యిటే బాగుందనిపిస్తే యిటే తిప్పి ఆనందించాలి మనం. కొత్తగా చెయ్యగలిగిందీ చేసేదీ ఏదీవుండదు పాతపంథాలోనే కొత్తచెమట్లు కక్కుకోవడం తప్ప !!

మహమ్మద్‌పాషా—కరీంనగర్

వ్యక్తి మంచి చెడ్డలు చేష్టలవల్ల తెలుస్తాయా మాటలవల్ల తెలుస్తాయా ?

కొంతమంది తెగమాట్లాడతారు. దాన్ని నోటిదూల అంటాం. నోటిదూల వల్ల వ్యక్తిత్వం తెలియదు. చేష్టల వల్లనే తెలుస్తుంది. మాటకు మనసివ్వదెవత్తీ చేతకూడా జతపడి ఏ తలుపు పక్కకో లాగేసి గోడకేసి నొక్కేస్తే తప్ప ! ఆ తర్వాత మరి కాదనదు ఏకాంతం దొరకాలేతప్ప !

ఆర్థికంగా కష్టాల్లోవున్న స్త్రీకి సాయం చేసినప్పుడు మగవాడి మనస్సులో ఏముంటుంది ?

మంచివాడికి ఏదీ వుండదు. చల్లగా

ఆ తర్వాత యీ మంచి తనాన్ని భరించలేక ఆ ఆడదే వెంటబడ్డం కూడా సహజం గనుక అందుకు నా జవాబు యిప్పుడు చెప్పను ! మంచి తనాన్ని మరచిపోలేదు ఆడదన్నది !

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

మొరార్జీదేశాయ్ ఎక్కడో వున్న ముసలి డాన్సర్ రుక్మిణీ అరండేల్‌ను ప్రసిడెంటుగా పట్టుకొస్తానంటున్నాడు. మీ కామెంట్ ?

ఇది ముసలివాళ్ళ యుగం. ఎక్కడ చూసినా ఎనభై దాటినవాళ్ళే తప్ప నలభైల్లో వున్న నాయకుడు ఒక్కడూ కనబడ్డంలేదు. ఏ వయస్సు ఆ వయస్సు పట్ల పక్షపాతం చూపించడం సహజం !

మీరైతే ఇండియా ప్రెసిడెంటుగా ఎవర్ని పెడతారు ?

నాకు మా మంజులుండగా మరొకళ్ళనెందుకు పెడతాను ? మొరార్జీమాత్రం పక్షపాతం నాకుంటే తప్పా! ఇలాటి పిల్ల యిండియాకు ప్రెసిడెంటుగా వుంటే యితర దేశాలతో సంఘర్షణల కాస్కారం వుండదు. వందమంది భుట్టోల్ని కిక్కురుమనకుండా వున్న చోటు తెలియకుండా పత్రాగలదు యిండియాకు!

మందలపు కోశయ్య—బండ్లవారిపాలెం

హేమమాలిని ప్రేమగాధలు ప్రశిద్ధికెక్కాయి. కాని వాళ్ళమ్మ అవన్నీ అబద్ధాలంటుంది. ఏది నిజం ?

హేమమాలిని ఆశదన్నదీ కొజ్ఞాకాద



బస్సులో ప్రయాణం. దార్లో ముసలమ్మ దుర్మరణం. తెల్లవార్లూ లైన్ క్లీర్ అయేంతవరకూ ముసలమ్మను ముందేసుకుని శవజాగరణం. కాస్త భయం. పది మందిగా వున్నారు గనుక కాస్త ధైర్యం!

కాలసర్పం కాటువేసిన విధి వంచితులు

టేకు అనసూయ ఒక నాటి సుప్రశిద్ధ రంగస్థల నటి. ప్రఖ్యాత సినిమా నటి కూడా. ఈనాడు వృద్ధాప్యంలో రోజు గడవక బాధపడుతోంది. లక్ష్మీకాంతం ప్రియురాలు చిత్రంలో హీరోయిను. పాతాళ భైరవిలో తన తనూ వైభవాలతో ఆదరగొట్టేసింది ప్రేక్షకుల్ని. ప్రస్తుతం ఆమెను చూపించి యీమె లక్ష్మీకాంతం అంటే నమ్మరెవరూ. యీ వయస్సులో ఆ జీవితం యిబ్బందుల్లో యిరుక్కుపోయింది. పాతాళభైరవి కథా నాయకి మాలతి సంగతి సరేసరి. ఇప్పటికీ ఆ చిత్రం ప్రజాదరణతో ప్రదర్శించబడుతూనే వుంది. కాని ఆ కథానాయకిని, ఎదురుగాల్లో పల్చనిలంగాల్లో పిట పిటలాడిపోయిన ఆ సుందరాంగిని యీనాడు గుర్తుపట్టలేము! చాలా దీనస్థితిలో వుంది ఆ సంసారం. అలాగే అలనాడు బహుళ ప్రఖ్యాతి చెందిన నటి కాకినాడ రాజరత్నం కూడా వృద్ధాప్యంలో విధి వెకిలి చేష్టలకు గురై జీవితాన్ని బరువుగా భారంగా యీడ్చుకుపోతోంది. ఒకనాటి కథానాయకి కొప్పరపు సరోజిని. యీమె పరిస్థితి కూడా అదే.


భ్రమరాంబ సానసత్యవతి సుందరమ్మ (ఎస్.పి. లక్ష్మణస్వామి భార్య) వాహినీతార పార్వతీబాయి ఎందరో బ్రతికివున్నారిప్పటికీ అన్నాతురులుగా మిగిలిపోయి.

రాజుపేద బాలనటుడు సుధాకర్ ఒక బిడ్డను కని విరుపేదరాలైన తన తల్లికి అప్పగించి ఏనాడో కన్నుమూశాడు. ఒకనాడు రాక్షస పాత్రలకు ప్రశిద్ధిచెందిన లక్ష్మయ్య చౌదరి కాళ్ళు రెండూ పోగొట్టుకుని మహా దారుణ దుర్భర స్థితిలో జీవితాన్ని గడుపుతున్నాడు. ఆర్. ప్రకాష్ రోజుల్లో నిర్మాత దర్శకుడుగా వెలిగిన ఐ. రాజారావు పరిస్థితి యీనాడు దీనాతి దీనం.

ఇలా ఎందరో వున్నారు ఫిలిం పరిశ్రమలో విధి వంచితులు. వృద్ధాప్యంలో రోజు గడవని వాళ్ళు. ఒక్క పూటకు కూడా యింత తిండిలేని వాళ్ళు.

మరెందరో పసిబిడ్డలు! ఫిలిం పరిశ్రమకు చెందిన తల్లిదండ్రులకు పుట్టి ఆ తల్లి దండ్రుల్ని కాలసర్పం కాటేస్తే ఎటు పోవాలో ఎలా బ్రతకాలో తెలియని అభాగ్యులు. వీళ్ళకి చదువు కావాలి. భవిష్యత్తువుండాలి.

ఎవరాదుకుంటారు వీళ్ళనందర్నీ? ఇంతమందికి ఉపాధి ఎవరు కల్పిస్తారు?



అచ్చుగుద్దినట్టు ఎన్. టి. ఆర్. కడుపున పుట్టినట్టున్నాడు యీ కృష్ణుడు. ప్రభ కథానాయికగా కంటె నాయకుడుగానే రాణిస్తుందనిపిస్తోంది యీ వేషంలో చూస్తుంటే. "నటీ విభావరి" తులాభారం ప్రదర్శనలో ఒక దృశ్యం!

ఏంచేస్తోంది తారల సంఘం ట్రస్టు?

ఫిలిం పరిశ్రమలో బాగున్నవాళ్ళు మరీ బాగుంటారు. ఒక్కసారి చితికిపోయారా యిక అంతే! పైనున్న వాళ్ళు క్రింద పడిపోయిన వాళ్ళని పట్టించుకోరు!

ఈ అన్నాతురుల అభాగ్యుల మనుగడ కోసం ఫిలిం పరిశ్రమలోని తారలందరూ ఒక పథకం వేశారు ఆమధ్య. ఆ పథకం ప్రకారం ప్రభుత్వ సహకారంతో ఆంధ్ర దేశంలో కొన్ని ప్రదర్శనలు యిచ్చారు. సుమారు మూడు లక్షలు తెచ్చారు. ఆ మూడు లక్షలూ బేంక్‌లో వేశారు. అందుమీద వచ్చే వడ్డితో పైన చెప్పిన విధి వంచితులు ఎందరో కాలం గడుపుతున్నారు. అంతో యింతో తిండి తింటున్నారు. వీరి పిల్లలు చదువుకుంటున్నారు. తెలుగు సినీ తారలు (అసోసియేషన్) దేశాటన చేసి సమకూర్చి పెట్టిన యీ ట్రస్టునుంచే ఆనాడు బీహార్ ఫ్లడ్ రిలీఫ్ ఫండుకుగాను అప్పటి ప్రధానమంత్రికి పదివేలు అందించబడింది. మూగాపు రామన్ ఆకస్మాత్తుగా కన్నుమూస్తే అర్జంటుగా వెయ్యి రూపాయలందించింది ఆ కుటుంబానికి. క్షయవ్యాధితో బాధపడుతున్న "నమ్మిన బంటు" నారాయణకు తాంబరం ఆసుపత్రిలో చికిత్స చేయిస్తోంది.

తెలుగు సినిమా ఆర్టిస్టుల సంఘం చేసిన కృషి అభినందనీయం. యీ ట్రస్టుకు ఛైర్మన్ శ్రీ జగ్గయ్య. ఆర్తులను పరిశీలించి అవసరాన్ని గ్రహించి బాధపడే వాళ్ళకు సహకరించడం యీయనకిప్పుడు నిత్యకృత్యం. ఆర్టిస్టు లందర్నీ వారి మానసిక ఉన్నతికి అభినందిస్తూ ప్రత్యేకంగా జగ్గయ్యను అభినందించవలసి వుంటుంది. డబ్బు సమకూర్చడం వేరు, దాన్ని సక్రమంగా సవ్యంగా సకాలంలో ఉపయోగించడంవేరు!

జమునకు వాణిశ్రీ సపోర్టు!

తెలుగు సినిమా తారల సంఘంలో శ్రీమతి జమున కారణంగా ముసలం బయలుదేరిందిప్పుడు. తారల్లో తారలు ఏడాది కొక సారైనా సరే పరస్పరం గుద్దుకోకుండా వుండలేకపోతున్నారు. ఆమధ్య వాణిశ్రీమీద సంఘ సభ్యులందరూ కొన్నాళ్ళు కత్తికట్టి పోరాడారు. తర్వాత రాజీ పడ్డారు వాణిశ్రీకి సంఘసభ్యుల మీద కక్ష పోలేదనుకోవచ్చు—యీమధ్య ఆమె జమునను సమర్థిస్తూ సంఘసభ్యుల్ని తూర్పార బట్టడం చూస్తే! వాణిశ్రీ సంఘం కారణంగా యిబ్బందుల్లో యిరుక్కున్నప్పుడు జమున సంఘానికి వైస్ ప్రెసిడెంటు. సాటి ఆడది వాణిశ్రీని సమర్థిస్తూ మగవాళ్ళని విమర్శిస్తూ ఒక్క స్టేట్‌మెంటు కూడా యివ్వలేదు. పైగా వ్యత్యాసాల్ని మరింత బిగించి కథను పకడ్బందీగా నడిపించిందని ఒక ఆరోపణ లేకపోలేదు. యీరోజున జమునకూ ఆర్టిస్టుల సంఘానికీ ఏర్పడ్డ కలతల్లో వాణిశ్రీ బాహాటంగా ముందు కొచ్చింది "మగవాళ్ళను" దులిపి పారేస్తూ జమునను పూర్తిగా సమర్థిస్తూ

నిప్పు రవ్వలు

జమున జాణతనం ప్రభాకరరెడ్డి గర్జన!

సంఘం మీదా సంఘ సభ్యుల మీదా దాడి ప్రారంభించిన శ్రీమతి జమునను నడి వీధిలో నుంచోబెట్టారిప్పుడు అధ్యక్షులు ప్రభాకర రెడ్డి తన స్టేట్‌మెంట్సుతో. అసోసియేషన్ మీటింగుల్లో జరిగిన అనేకానేక ప్రసంగాల్నీ మనస్తత్వాల్నీ సంభాషణల్నీ వెలుగులోకి తెచ్చారు. ఆయన చేస్తున్న ఆరోపణల ప్రకారం జమున అసోసియేషన్‌లో ప్రముఖ పాత్ర వహించిందనే చెప్పాలి. అసోసియేషన్‌లో సభ్యులుగా చేరని రామారావూ నాగేశ్వరరావూ నిర్వహించే కార్యకలాపాల్లో పాల్గొనరాదని వాదించిందట! కృష్ణకూ విజయనిర్మలకూ (దేవదాసు సందర్భంగా) క్షమాపణ చెప్పుకోనిదే వాణిశ్రీని విడిచిపెట్ట రాదని ఉద్బోధించిందట! రామారావు నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో సాగిన క్రికెట్ మేచ్‌కి ప్రభుత్వం పిలుపు ప్రత్యేకంగా రానిదే ఎవరూ పోరాదని సందేశమిచ్చి ఆ ప్రకారం పురుషోత్తమ రెడ్డిగారి నుంచి "ఆహ్వానాన్ని" రాబట్టిందట! ఎన్నో ఎన్నో చెబుతున్నారిప్పుడు ప్రభాకరరెడ్డి జమున జాణతనం గురించి!



మగవాడికి పదవీ ఆడదానికి అందచందాలూ శ్రీరామ రక్షలు. జమున తన అందచందాలతో పేరు ప్రతిష్ఠలతో పదవుల్లో వున్న వాళ్ళని పల్టీలు కొట్టిస్తోంది. సాటి నటుల్ని హడలెత్తిస్తోంది! "నటీవిభావరి" ప్రదర్శనలో ప్రసంగం!

ఏమైంది ఆడబ్బు?

ముఖ్యమైన మరో సంగతి! జమున ఆర్టిస్టుల సంఘం ఉపాధ్యక్షురాలుగా వున్నప్పుడు కొంతమంది నటీ నటుల్ని సంఘంలోకి లైఫ్ మెంబర్లుగా చేర్పించిందట. లైఫ్ మెంబరు 500 రూ. లు కట్టాలి. ఆ విధంగా అయిదారుగురి దగ్గర జమున వసూలు చేసిన మొత్తం (డబ్బు) యిప్పటికీ అసోసియేషన్‌కు అప్పగించలేదట! ఏమైందా డబ్బు? ఏం చేసింది? ఎందుకు అసోసియేషన్‌కు జమకట్టదు? అని ప్రశ్నిస్తున్నారు వారిప్పుడు. ఇదే నిజమైతే జమున నిజాయితీకి ఇది ఒక మాయని మచ్చ అనే అనుకోవాలి! జమున కారణంగా లైఫ్ మెంబర్‌షిప్పుకుగాను పైకం చెల్లించిన నటీ నటులకు రశీదులు లభించక పోగా, అసోసియేషన్ కార్యకర్తలు వారి సభ్యత్వాన్ని ఆమోదించకపోగా పాపం వాళ్ళు తిరిగి సాధారణ సభ్యత్వం చెల్లించేశారట సంఘంలో!

జమునకు ట్రస్టుమీద అసంతృప్తి దేనికి?

తారల సంఘానికీ జమునకూ మధ్య ఏ గొడవలైనా రగలవచ్చు. ఏ వ్యత్యాసాలైనా వుండవచ్చు. పరస్పరం నేరారోపణలు చేసుకోవచ్చు. కాని గమ్మత్తేమిటంటే యీ ఆరోపణలు సంఘం వరకే పరిమితం కావడంలేదు. వ్యక్తుల వరకే సాగడంలేదు. అటుతిరిగి యిటుతిరిగి స్టేట్‌మెంట్స్ తప్పుడు దారి తొక్కి సంఘం ఏర్పాటుచేసిన "ట్రస్టు"మీదకు వచ్చెడుతున్నాయి. ఏ మహదాశయం కోసం ట్రస్టు ఏర్పడిందో ఏ మానవతా దృక్పథంతో ట్రస్టు నడుస్తోందో ముందుగానే చెప్పాం. ఈ ట్రస్టు సాగుతున్న విధానంమీద తనకు అసంతృప్తికలిగే తను వేరే ఒక "నిధి"ని ఏర్పాటు చెయ్యడానికి ప్రత్యేకంగా ప్రదర్శనలు యిస్తున్నానండి జమున. ఈ ట్రస్టు మీద అసంతృప్తి కలగడం అంటే ఏమిటి? ఎలా నడుస్తోంది ట్రస్టు ఆమె దృష్టిలో?

అంతా అయోమయం!

శ్రీమతి జమున మొన్నటి వరకూ ఆర్టిస్టుల సంఘానికి ఉపాధ్యక్షురాలే కాదు, ట్రస్టు కమిటీకి చెందిన ఎనిమిది మంది సభ్యుల్లోనూ ఒకతె కూడా. అటువంటప్పుడు ట్రస్టు కార్యక్రమాల మీద అసంతృప్తి చెందితే నిలదీసి ఎందుకు అడగలేదు సమావేశాల్లో? అడగలేకపోతే అది వేరు సంగతి మగవాళ్ళను చూసి భయపడిందే అనుకుందాం—ఒకఉత్తరం వ్రాయవచ్చుగా "మీ ఎక్స్‌ప్లనేషన్ ఏమిటి" అని! నేను సంఘానికే రాజీనామా యిచ్చాను యింక ట్రస్టుకీ నాకూ సంబంధమేమిటని అడగవచ్చు అమాయకంగా. ఆమె రాజీనామా సంఘానికే పరిమితంగాని ట్రస్టుకు రాజీనామా చెయ్యలేదుగా? సంఘం వేరు ట్రస్టువేరు అన్నది ఆమెకు తెలుసు. సంఘమే ట్రస్టు ట్రస్టే సంఘం అనుకుంటోంది అమాయకురాలు అనుకుందామా అంటే అప్పుడు ట్రస్టు కమిటీకికూడా రాజీనామా పంపివుండాలిగా! దానికెందుకు పంపలేదు రాజీనామా! కాగా జమున ప్రస్తుతం సంఘానికి రాజీనామా యిచ్చినా ట్రస్టు కమిటీలో వున్నట్టే లెక్క. ట్రస్టుకమిటీలో వుండి దాని కార్యక్రమాలు అసంతృప్తి కలిగిస్తున్నాయనడంలో అర్థం! అంతా అయోమయం!



మరో పది పదిహేనేళ్ళు పోతే జమున యిలా కాకినాడ మంజులలా వుంటుందని పిస్తోంది యీ ఫొటో చూస్తే. బస్సులో మగాళ్ళెవరూ లేరు. ఉన్నంతలో యిలా సేమ్‌సెక్స్‌తో తృప్తి పడాల్సిందే మరి!

కిరాయినాటకాలు దేశసేవ అవుతాయా?

ట్రస్టు నిర్వహిస్తున్న కార్య కలాపాల మీద అసంతృప్తి కలిగే తను తన ప్రదర్శనల ద్వారా ఒక "నిధి"ని సమకూర్చబోతున్నట్టు చెప్పింది శ్రీమతి జమున. ఒక వైపున తాను 'నటీ విభావరి' పేరుతో నిర్వహిస్తున్న ప్రదర్శనలు దేశసేవకు చెందినవి కావని ఒప్పుకుంటోంది "పారితోషికం తీసుకుని వెడుతున్నాము" అన్న ప్రకటనలతో. పారితోషికానికి మరో పేరు "కిరాయి"! కిరాయి నాటకాలు ప్రజాహిత కార్య కలాపాలు ఎలా అవుతాయి? ప్రదర్శన మీద లాభం వస్తే అది కాంట్రాక్టరుది. లాభాలు పొంది ప్రదర్శనలు యిస్తే అవి కిరాయి ప్రదర్శనలు. అటువంటప్పుడు "దేశ" సేవగాని మరో "సేవ"గాని ఎక్కడున్నట్టు? ఇవి కొందరి ఘాటైన ప్రశ్నలు!

తెరవెనుక డ్రైవరు కథ

సంఘానికీ ట్రస్టుకీ చెందిన కొందరు సభ్యుల్ని ప్రశ్నిస్తే అసలు జమున క్రోధానికి కారణాలు కొన్ని బయట పడుతున్నాయి. జమునకు ఒక డ్రైవరు వుండేవాడట. ఆ డ్రైవరు అర్ధాంతరంగా చెప్పా చెయ్యకుండా ఒకనాడు గుటుక్కుమన్నాడట. గుటుక్కుమన్న అతగాని కుటుంబానికి ట్రస్టు నుంచి ప్రతినెలా కొంత ముట్టచెప్పాలని అడిగిందట జమున. "నీ డ్రైవరు చనిపోతే అతడి మీద సానుభూతి వుంటే— ఆ సానుభూతిని నువ్వే వ్యక్తిగతంగా చూపించుకోడం మంచిది. నీకు డబ్బులేదు గనుకనా?"

(తరువాయి 13 వ పేజీలో)



మగాళ్ళ సాయం అక్కర్లేని ఆడవాళ్ళు మబ్బు విడిచిన ఎండలా తెగ వెలుగుతారు తైతెక్కలాడుతూ. యీ సీను చూస్తూ మతిచెడి డ్రైవరు ముసలమ్మ మీదుగా నడిపించేసి వుంటాడు బస్సు! తప్పు బస్సుది! అతడిది కాదు!

మాటా-మంతీ

తారలు చీరలు మనస్తత్వాలు

తారలూవారిమనస్తత్వాలూచిత్రంగా వుంటాయి. అందులోనూ తెలుగు సినీ తారల మనస్తత్వాలు మరీ విచిత్రాలు.

సంపాదిస్తూ వుంటారు లక్షలకు లక్షలు. ఎందుకో ఖర్చు పెడుతూనూ వుంటారు (అది వాళ్ళకే తెలియదు) మగవాళ్ళకి చాలామందికి తాగుడు ఖర్చు. ఆడవాళ్ళయితే డాక్టర్ల ఖర్చు!

సన్మానాలకి పరుగు పెడుతూ వుంటారు రానూ పోనూ బసా వగైరా ఖర్చులు తమవి కావు గనుక. సన్మానం పేరుతో మగవాడికి ఒక శాలువా దక్కినా చాలు ఆడదానికి పట్టు చీర దక్కినా చాలు!

కొంతమంది తారలు సన్మానానికి పిలిస్తే పట్టుచీర పెడతారా అని ముఖంమీద అడిగేస్తారు. పనిమనిషి పండక్కి చీర పెట్టరా అని యజమానిని అడిగినట్టు! అంతంత సంపాదిస్తూ యింత దరిద్రం దేనికన్న ప్రశ్నకు జవాబు వాళ్ళకే తెలియదు!

ఆమధ్య ఒకతార ఒకవూరు సన్మానంకోసం వెళ్ళింది. సన్మానంలో అన్నమాట ప్రకారం పట్టుచీర పెట్టారు నిర్వాహకులు. రూముకి వచ్చి చూసుకుని 'దీనికి ఒక అంచే వుండ' అని కుమిలిపోయింది. నిర్వాహకులు ద్రోహం చేసినట్టుగా అల్లాడిపోయింది. నిర్వాహకులకు ఒక బట్టలషాపు వుంది గనుక రాత్రికి రాత్రి కొట్టుతెరిచి ఆమెను పట్టుకు వెళ్ళి యిచ్చిన చీర తీసేసుకుని రెండంచుల చీర పెట్టారు మరో అయిదొందల రేటుఅదనమైనా. కొట్లో ఏం తగిందో ఎవ చెయ్యి ఎవరి ఒంటికి ముందుగా తగిలిందో తెలియదు కాని రాజమండ్రీ నుంచి తిరిగి వస్తుండగా ఆ తారతో ప్రయాణం చేసి మరో అయిదు వేలుఖర్చు పెట్టారు ఆ నిర్వాహకుడు. పట్టుచీరా దక్కింది అయిదువేలూ వచ్చాయి. ఆమాత్రం ప్రోఫిట్ లేకపోతే యిల్లు కదలడం దండగే మరి!

జమునతో శ్రీకాకుళం వెళ్ళివచ్చిన తారల్లో కొందరు పట్టుచీర పెడతారనే వెళ్ళారట! వాళ్ళు పట్టుచీర పెట్టకపోగా జమునచేత తలో వెయ్యి రొక్కం మాత్రం యిప్పించారట. రొక్కం ఎలాగైనా వస్తుంది. అదనంగా చీర లేదే అని గొణుక్కున్నారట ఒకరిద్దరు మరి!

"మీమీద నాకు కోరికుంది" అని వెల్లడించేశాడు ధైర్యంగా యీమధ్య ఒక తారయింటికొచ్చిన విజిటరు. ఆమె ఓనవ్వు నవ్వి వెంటనే అతగాణ్ణి వెంటబెట్టుకుని బట్టల కొట్టుకు పోయింది. ఆరువేలయింది విజిటర్‌కి బిల్లు, మరో నాలుగువేలు అవసరం చాలు అందట. పనై పోయిన తర్వాత యింత సంపాదిస్తున్నావు గదా—నీకింతబట్టల కరువేమిటి?' అంటే 'అమ్మతనుగా ఖర్చుపెట్టదు. ఇలా సంపాదించుకుంటే ఒప్పుకుంటుంది!' అందట చిన్న పిల్లలా ముద్దుగా ముఖంపెట్టి!

ఆమధ్య ఒక పాత్రికేయుడు ఒక తార చేస్తున్న 'తప్పుడు' పనులను గురించి ఏకరువుపెట్టాడు ఆమె తండ్రి దగ్గర. బ్లాక్‌మెయిల్ చేద్దామని అతగాడి ఉద్దేశం. 'అవి ఎవడికోసో పోతాం దని నీకెందుకేడుపు? నువ్వూపో,వుంటే ఓ వెయ్యిరూపాయిలిచ్చి' అన్నాడు తండ్రి నిక్కచ్చిగా! 'నాకో వెయ్యి రూపాయలుకావాలిఅర్జంటుగా' అన్నాడు పాత్రికేయుడు. ఏం భయాలం రాస్తాడో ఏమో ఎందుకైనా మంచిదనుకుని చేతిలో పెట్టాడు తండ్రి. తక్షణం ఆ వెయ్యీ తిరిగి తండ్రిచేతిలో పెట్టేసి 'నువ్వడిగిన వెయ్యీ యిదిగో, నీ కూతుర్ని పంపుగదిలోకి, నేను డబ్బు కోసం రాలేదు' అన్నాడు పాత్రికేయుడు, నిర్ఘాంతపోయాడు తండ్రి. ఎలా కాదనగలడు తను అన్నమాట! వెయ్యి రూపాయలు ఆదాయం వచ్చినట్టే మురిసిపోయాడు!

ఎడిటర్స్ మెయిల్

(7 వ పేజీ తరువాయి)

న్నదీ! ఇంత వయస్సు వచ్చాక కూడా ఏదీ ఎరగదనడానికామె బట్టల కొట్లో బొమ్మకాదు. ఆడపిల్ల జీవితం ఎన్నిసార్లు బాత్‌రూముకు పోయొచ్చివుంటుందన్న ప్రశ్న మీద ధన్యమౌతుంది! నంగి నంగి కబుర్లు మనకి నచ్చవు?

మన తారలు మరీ పతివ్రతల కబుర్లు చెబుతూ వుంటారు. ప్రజలు నమ్ముతారనేనా?

నమ్మరని తెలుసు. నానా అల్లరీ అవుతున్నామన్నదీ తెలుసు. ఆత్మ వంచన చేసుకునేవాళ్లు యితర్లను వంచించలేమన్నది గుర్తించలేరు! నాకిది తెలుసు నాకిదియిష్టం నాకిష్టమైనది నేను అనుభవిస్తాను అనుభవిస్తున్నాను అని చెప్పుకుందుకు సిగ్గుపడే వాజమ్మలను గురించి మనం చర్చించడం అనవసరం!

వస్తున్న చిత్రాలన్నీ వస్తున్నట్టే పోతున్నాయి. ప్రేక్షకుల్లో విమర్శనాత్మక దృష్టి పెరిగిపోయిందంటారా?

విమర్శనాత్మక దృష్టి వున్న వాళ్ళే చూస్తున్నారు. తక్కిన వాళ్ళందరూ మానేశారు!

జి. భాగేశ్వరరావు—ముషీరాబాద్

"నవరత్నం" చిత్రంలో యం. జి. ఆర్. ఒక వ్యభిచార గృహానికి వెడతాడు. ఆమె పేరు శ్రీప్రియ. ఆమె తన పైజులన్నీ లైట పారేసి రమ్మన్న తర్వాత "నీకు బుద్ధుందా? ఏమిటీ బ్రతుకు?" అని అసహ్యించుకుని చక్కాపోతాడు. ఆ పరిస్థితిలో మీరైతే ఏం చేసేవారు?

నేను సినిమా హీరోనికాదు నీతులు చెప్పడానికి. ఒక వేళ చెబుదామనుకున్నా నా ఒళ్ళు ఒప్పుకోదు! నీతి చెప్పడానికన్నట్టుగా అసలా యింటికి పోవడందేనికి బుద్ధిలేక!

తెలుగు నిర్మాతలు తనకు తగిన అవకాశం యివ్వలేదని బాధపడింది యీ మధ్య కవిత. మీరివ్వకూడదూ?

కొత్తగా వస్తున్న తారలకు మనమూ మన విగ్రహాలూ పనికిరావు. మర్రిచెట్టు మానంతలావూ మసి బొగ్గంత రంగూ మడించినడబ్బూ వున్న గౌండర్లూ చెట్టియార్లూ కావాలి! చాలా మంది పిల్లలు మరీ పిచికంత కనుపించినా పెద్ద పెద్ద ఏనుగుల్ని మోసేస్తున్నారీ మధ్య! అవకాశాలు ఏనుగుల్లోనూ కరెన్సీసూట్‌కేసుల్లోనూ దొరకవు. కృషిలోనూ క్రమశిక్షణలోనూ ఓప్పులోనూ వుంటాయి!!



ఇది రవికాకాదు బ్లౌజూకాదు జాకెట్టూ కాదు. బరువుల్ని కాస్త పైకిలాగి నిలబెట్టుకుందుకు కొత్తగా తయారైన విచిత్ర సాధనం. ఒక చెయ్యి పైకెత్తితే ఒకవైపు పొంగుతుంది. రెండుచేతులూ పైకెత్తితే రెండూ పొంగుతాయి. ఆ తర్వాత అర్జంటుగా ములిగిపోక తప్పదు ఎంతనిగ్రహం కలవాడైనా! "మంచికి స్థానం లేదు"లో ప్రస్తుత ప్రపంచంలో దేనికి స్థానముందో చూపిస్తోంది జయరేఖ విజయకుమార్‌కి! ఈరోజుల్లో అవే పాలిస్తున్నాయి దేశాన్ని!

పొరుగింటి పుల్లకూర రుచి అన్నట్టుగా తెలుగు దేశంలో అందమైన పడుచులు కరువైనట్టుగా యితర భాషల పిల్లల్ని తెస్తున్నా రెందుకీమధ్య మన నిర్మాతలు?

స్థిరపడ్డ తెలుగు పిల్లలు పది అడిగితే యీ పరభాషల కొత్తపిల్లలు రెండుకే వస్తున్నారు మొదట. అందుకని తెస్తున్నారు మనవాళ్ళు. నాలుగు సినిమాల్లో నటించాక యీ కొత్త పిల్లలూ అడుగుతున్నారు పది! ఇదంతా ఒక విషస్ సర్కిల్. పైగా ప్రతి స్థిరపడ్డ తెలుగు దానికీ ఓ దర్శకుడో ఓ నిర్మాతో ఓఛాయాగ్రాహకుడో ఆల్‌రెడీ వెనకాల వుంటున్నాడు. మరో మగాడున్న చోటికి మగాడన్నవాడు పోలేడుగా! కాదంటారా!!

కె. వి. సత్యనారాయణ—అనకాపల్లి

ఆడది మగవాడికి నమ్మకంగా పడి వుండాలంటే మగవాడు ఏం చెయ్యాలి?

అనుమానిస్తూ కూర్చోకూడదు, అవసరం హాయిగా తీర్చుకుని తీర్చి చక్కాపోవాలే తప్ప. తెగ లాగితే తెగిపోక తప్పదు!

యం. గౌతమ్—కామారెడ్డి

ప్రతి సినిమాలోనూ హీరో పెళ్ళికాని పిల్లనే ప్రేమిస్తాడు. కారణం?

పెళ్ళయినదానితో ప్రేమ అన్నదీ పడగ్గదికో పెద్ద హోటలుకో మాత్రమే పరిమితం. పెళ్ళయిన నాయిక పెళ్ళికాని నాయకుణ్ణి డామినేట్ చేసి కూర్చుంటుంది శృంగారంలో బెసక్కుండా ఓగించి. ఈ సత్యాన్ని భరించలేదు మననోకార్డ్ సమాజం. కనుకనే యింకా కాకమ్మకథల్లోనే వుండిపోయారు మనవాళ్ళు. సీతగీత దాటితే బ్రతుకు ఏమైంది చెప్పండి! నిజానికి నాకు నచ్చిన నేను మెచ్చిన చిత్రమది!

కె. ఎస్. రావు—రాజోలు

ఒక పెళ్ళయిన పిల్ల ఒంటరిగా చూసి మీద పడితే ఏం చేస్తారు మీరు?

అంతయిడిగా ఎంతయిడి వున్నా తనుగా మీద పడదే సంసారి. చూసి చూసి కవ్వించికవ్వించి ఎక్కడెక్కడో తడి పుట్టించిపుట్టించి మీరు చెయ్యి పట్టుకుంటే కాస్త విడిపించుకో బోతున్నట్టుగా లొంగిపోతుందే తప్ప! నేను కాదనుకున్నా మరో ప్రబుద్ధుడు చేస్తాడా పని ఆమె కంటూ "అది" అంత "యిడి" గా వుంటే!!

వి. వీరభద్రరావు-రాజమండ్రి

కృష్ణ విజయవాడలో స్టూడియో కడతారట. ఛత్రపతి శివాజీ తీస్తారట? మీరేమో కట్టడంలేదు తియ్యబోడు అంటారు. ఏది నిజం?

పాతికేళ్ళక్రితం భానుమతి ఆ వయస్సులో నాకిప్పుడు చిక్కడం ఎంత సంభవమో ఆ రెండూ కూడా యిప్పట్లో అంతే సంభవం. ఉన్న స్టూడియోలు మూల పడకుండా చూసుకోగలిగితే చాలు!

పెద్దిరెడ్డి గణేష్‌బాబు-హైద్రబాద్

కామిగాని వాడు మోక్షగామికాడు అన్నాడు వేమన. కామాన్ని జయించినప్పుడే మోక్షం లభిస్తుంది అన్నాయి వేదాలు. ఏది కరక్టు?

రెండూ ఒకటే. కామం అంటే కోరిక. అది తీరితే సంతృప్తి ఏర్పడుతుంది. ఆ సంతృప్తే మోక్షం. ఇంక కామాన్ని జయించడం సంగతి. శత్రువును జయించడం అంటాం. జయించడం అంటే చంపెయ్యడం. చంపెయ్యడం ఒక కోరిక. అది తీరినప్పుడే సంతృప్తి ఏర్పడుతుంది. ఏ కోరిక పుట్టినాదాన్ని తీర్చుకోగలగడం అన్నదాన్నే సంతృప్తి అంటాం. కాగా జయించడం అన్న అర్థం అదే! కానివ్వండి. జయించండి!

అసలు వేదాల్లో ఏముంది? మీరు చదివారా?

నేను చదవలేదు. పెద్దల వ్యాఖ్యలూ వాదోపవాదాలూ విన్నాను. మన సంస్కృతి చరిత్ర మన సైన్సూ మన పుట్టుక మన గిట్టుక అన్నీ వున్నాయి అందులో. లేనిది లేదు. ఋగ్వేద కాలంలో పెళ్ళిళ్ళూ సొంతాలూ మట్టిగడ్డలూ ఏవీ లేవట. అన్నీ అందరివీనట! గొప్ప సోషలిజం కదూ అది!!

ఎస్. ఎ. మూర్తి—రాజమండ్రి

శ్రీ జలగంవారు స్వయంగా ప్రభుత్వం స్టూడియోలు కట్టబోదనీ కట్టేవాళ్ళకి అప్పులిచ్చి సహకరిస్తుందనీ అన్నారు. కామెంట్ ప్లీజ్?

నేను పెళ్ళాడను. ఆడేవాళ్ళుంటే డబ్బిచ్చి జరిపిస్తాను అన్నాడు నా మిత్రుడొకడు ఒకనాడు ఆరూపంగానైనా ఓ యిద్దర్ని ఒదిలించుకుందుకు! ఆంధ్రదేశానికి ఎన్నోసమస్యలున్నాయి. సినిమావాళ్ళ సమస్యేకాదు!

ప్రతిజిల్లాలోనూ స్టూడియోలు కట్టించాలన్నారు శ్రీ శ్రీనివాసులురెడ్డి! ఏమంటారు?

అదే జయప్రకాష్ నడిగితే స్టూడియోలన్నవి బ్లాక్‌లెవెల్లోంచి కట్టించేస్తే బాగుంటుందంటారు. అదొక రకం రాజకీయ పరిభాష. మనకర్థంకాదు!

మీరు చేరకూడదూ ఆంధ్ర పత్రికలో?

ఆ రాతలు నేను రాయలేను. అన్ని ఉద్యోగాలు నేను చెయ్యలేను. అదొక్క శ్రీనివాస్‌కే చెల్లింది! మరొకరు రాణించడు ఆ స్థానంలోనే కూర్చోబెట్టినా?



ఆడపిల్ల ఎత్తులకిచ్చే విలువ ముఖానికివ్వడంలేదు యీమధ్య మన నిర్మాతలూ దర్శకులూ. అందుకే సగం ఏతారదన్నది చెప్పగలుగుతున్నారేగాని మన ప్రేక్షకులసలు ఏముఖం ఎవరి దంటే చెప్పలేక పోతున్నారు. ముఖం కాస్త నలిగినా పద్మప్రియ ఎత్తుల్ని మాత్రం ఖచ్చితంగా కాపాడుకుంటోందన్నది ఋజువు చేస్తుంది మనకు ప్రపూర్ణా మూవీస్ వారి "బలే అల్లుడు" చిత్రం! కృష్ణంరాజుతో ఒక దృశ్యం !!

ఎడిటర్స్ మెయిల్

(6 వ పేజీ తరువాయి)

గోపి హుషారు జీవితనౌకలో ఏమైందట! ఇంత నీరసంగా వున్నా డెందుకు ?

దొంగతనంలో లభించే సంతృప్తి నన్ను పెళ్ళాడు నేను నీదాన్నై పోతాను అన్న చోట లభించదు. ఒద్దంటే మీదపడే ఆశని దొరికిన చోట మగాడికి కాస్తంత నీరసం సహజం! జీవితనౌక కథ అలాటిది.

అతడేం చేస్తాడు ?

సంజయ్‌గాంధీని భావిభారత సామ్రాట్టుగా వూహించుకుని పొగిడి పొగిడి చెప్పులు మోసిమోసి పిల్లల్నికూడా అప్ప జెప్పి వశపంపు సేవలు జరిపించిన మన ఆంధ్ర నాయకులు ఒక్కరు కూడా యిప్పుడా యన గొప్పదనాన్ని గురించి మాట్లాడ రేమి ?

వ్యాపారం పడిపోయిన తర్వాత నాయకులకే కాదు మరెవరికీ రావు మాటలు. చెప్పులదుమ్ము ఇద్దరు జేబుల్లో పోసుకొచ్చి పెళ్ళాల నెత్తి మీద చల్లిన వాళ్ళు కూడా వున్నారు మన ఖర్మకాలి! చేతులునొప్పెట్టేలా చప్పట్లు కొట్టిన లక్షలాది ప్రజల్ని నరకాలి గాని వాళ్ళదేముంది తప్పు ?

బి. బాలకృష్ణ—కర్నూలు

అడవి రాముడు 50 రోజులకూ 81 లక్ష లు వచ్చింది. ఇంత డబ్బు తేగల చిత్రాన్ని మీ కృష్ణ జన్మలో తియ్యా గలడా ?

తియ్యలేడు. తీసినా ఒద్దని చెబుతాను కూడా. ఎవడిక్కావాలంత డబ్బు-పాడు డబ్బు! లెక్కపెట్టుకోవడం తోనే బ్రతుకు సరిపోతుంది, సుఖ పడేదెప్పుడు! కృష్ణకూ నాకూ వున్నదీ వస్తున్నదీ చాలు! ఇనప్పె ట్టెల్లో మురిగిపోయే ప్రజలకు ఉపక రించని దరిద్రపు డబ్బొద్దు మాకీ జన్మలో !!

సుదర్శన్—భీమవరం

పెళ్ళి చేసుకోవడంవల్లా పిల్లలు పుట్టడం వల్లా జమున డిమాండ్ తగ్గింది. అలా ఆలోచిస్తే రమాప్రభ పెళ్ళి చేసుకోలేదా? కొందరి పట్ల పరిశ్రమ ఎందుకీ పద్ధతి అవలంభిస్తుంది ?

తారపెళ్ళి చేసుకోవడంతోటి చేసు కోక పోవడంతోటి పరిశ్రమకు సం బంధం లేదు. ఒబ్లయిజింగ్ నేచరు న్నదా కాదా అన్న దొక్కటే ముఖ్యం. రెండోది హీరోల సపోర్టుకావాలి. నాకు యీ హీరోయినొద్దు ఆ హీరోయిన్ను వెయ్యి అనొచ్చు అతగాడు! జమున మొన్నటి దాకా తను హీరోలకంటె గొప్పదాన్ని అనుకుంది. దెబ్బతింది. అంతే తేడా. ఇప్పుడెంతో బాగుంది!

వి. మురళీధర్—సూళ్ళూరుపేట

మగవాడిలో ఏం చూసి ప్రేమిస్తుంది ఆడది ?

నీతి, నిజాయితీ! మీ సూళ్ళూరు పేట మగవాళ్ళలో అది బాగా తక్కు వను కుంటాను. అమ్ముకుని తిని కాగ డాకు రావలసిన డబ్బు ఎగవేశాడు టి. ఎస్. గణపతి. నా జీవితంలో యిలాటి మనిషి ఒక్క మీవూళ్ళో నే తగిలాడు !!

యం. భిక్షపతి—ఎ. ఎన్. ఆర్. ఫాన్స్ అసోసియేషన్, వరంగల్

ఒక పత్రికలో సంజయ్‌గాంధీ అక్కినేని నాగేశ్వరావును రిటైర్ కమ్మన్నట్టుగా చదివాము. ఎందు కలాటి సలహా యిచ్చి నట్టు ?

ఆడవాళ్ళ నాకర్షించగల యిద్దరు మగ వాళ్ళకు పరస్పర యీర్ష్యలూ అస హనాలూ సహజం! బ్రేవో! నాకు నచ్చిన సలహా యిచ్చాడు!

సంజయ్ గాంధీ చేసిన అనేకానేక దురాగతాలు ప్రజలకు తెలియజేసి యిక ముందైనా ఏమంత్రి కొడుకూ అలాటి వెధవపన్లు చెయ్యకుండా చూడాలి మీరు. ఏమంటారు ?

ఏమంటాను? పిచ్చెక్కినట్టు ఓట్లు పారేసిందిగా మీవరంగల్లు అతగాడి తల్లిగారి సింహాసనానికి! ఎవరికి లేదంటారు బుద్ధి ?!

ఎవరండీ యీ రుక్సానా? సంజయ్‌కీ ఆమెకూ సంబంధమేమిటి ?

నాజూకు సొగసులతో తెల్లటి పొడు గాటి విగ్రహంతో చెరకురసాలూరే ప్రౌఢవయస్క. మధు పాత్రతో చేరి తన మధురమైన పాత్రను కూడా సంజయ్‌కి ధారాదత్తంచేసి వెరైటీ కావాలన్నప్పుడల్లా ఆ ఏర్పాట్లు కూడా చేసేది! మొగల్ ఎంప్రెస్‌లా ఎదిగిపోయింది ఎమర్జెన్సీలో ఆత గాణ్ణి అడ్డంపెట్టుకుని!

వి. రామారావు—భీమునిపట్నం

ఈ మధ్య మన శోభన్నాద్రిగారు మరీ పెట్టడం పెట్టించుకోవడం మానేసి దూరంగా వుండి ఫొటోలు దిగుతున్నారు. కాగడా దెబ్బా ?

ఆ పట్టింపు భయం అతడికొచ్చిందను కోను నేను. పాపం ఆ పిల్లలే కాస్త వెనకడుగు వేస్తున్నట్టుగా వార్త!!

శోభన్నాద్రిగారు తారల యిళ్ళకు పత్రికల కోసం వాళ్ళతో ఫోటోలు తీయించు కుందుకుగాను 3 జతల బట్టలు 2 జతల బూట్లు 2 బెల్టులు వగైరా అన్నీ పట్టుకుని వెడతారా? కాదంటే చూడండి ఆ ఫొటోలు ?

ఆయన పట్టుకు వెడతాడంటే నేను నమ్మను. ఏ హీరో కూడా ఎవరి కోసమూ ఉచితంగా కొంప కదలడు. హీరోయినన్నది షేక్ హేండిచ్చి "లోపలకు" లాక్కుంటుందే తప్ప పెట్టుబడిపెట్టి కుట్టిస్తుందంటే అదీ నమ్మను. నాకు పత్రికల వాళ్ళమీదే డౌట్! సన్మానం చేస్తాం వస్తావా అంటే పట్టుచీర పెడతారా అంటుంది రాజశ్రీ! యీ తరగతి వాళ్ళకంటె పత్రికల వాళ్ళే కాస్త మెరుగు ఖర్చు పెట్టడంలో!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

రాజశ్రీ పెళ్ళిచేసుకోదా యింక ?

అమెరికాలో ఒకడూ బ్రిటన్‌లో ఒకడూ క్యూబాలో మరొకడూ యిలా దేశానికి ఒకరు పుట్టి పెరిగి కలవ రిస్తున్నారట ఆమె కోసం! ఇండి యాలో తగిన మగసిరి లేదంది తరచు సింగపూరు పోయొస్తున్న తార ఒకామె యీమధ్య! కానివ్వండి. ఆ గౌరవం పరదేశాలకే దక్క నివ్వండి!!

నేనొక కె. ఆర్. విజయలాటి పిల్లను కామిస్తున్నాను (ప్రేమిస్తే పెళ్ళి చేసుకో వలసి వస్తుంది గనుక) నా అభిప్రాయం చెబితే తనకంటె అర్హుడుగాకనిపిస్తున్నా పరిస్థితుల్ని బట్టి నన్ను కాదంటుందను కోను. కాని అడుగుదామంటే ఎప్పుడూ ఆమె చుట్టూ ఎవరో ఒకరు వుంటున్నారు. ఏం చెయ్యను ?

నాకూ యిదే సమస్య ఎదురౌతోంది యీమధ్య. వెళ్ళడానికీ రావడానికీ టాక్సీలకే ఖర్చవుతోందే తప్ప 'సందు' దొరకడం లేదు మనస్సు కక్కేసి మీదకు లాక్కుందుకు. అడిగితే కాదనదు. కాని అయినవాళ్ళు పక్కకుతప్పుకోరు. కాగా ఆ బాటిల్లూ ఆ పర్మిట్టూ పట్టుకుని మరో చోట "రామరామ కృష్ణ కృష్ణ" అనేసుకోక తప్పడంలేదు. ఒదిలెయ్యండి. కొన్నా ళ్ళకాపిల్లే వెతుక్కుంటూ వస్తుంది మీ దగ్గరకు మీకంటూ సమర్థత వుందను కుంటే!!

ఇక్కడకు అవుట్‌డోర్ షూటింగుకి వచ్చి నప్పుడు ఒక కామెడీ హీరో ఒక చక్కని దీపం లాటి చుక్కను మందుకొట్టి మీద పడి రేప్‌చెయ్యబోయాడు. మీకు తెలుసా? ఈ సందర్భంలో ఒక జర్నలిస్టు కూడా వున్నాడు. ఆ పిల్ల కాళ్ళు పట్టుకుని

ఎడిటర్స్ మెయిల్

క్షమించమంటే ఆగింది రైలెక్కడం మానేసి? విన్నారా?

విన్నాను రాజమండ్రిలో వుండికూడా అంత దరిద్రం పట్టినవాడు మనిషికాడు పరమ శని జాతకమై వుంటుంది. అక్కడ ఎన్నో గ్లాస్ లైట్లుండగా దీపాల జోలికి పోవడం దేనికి లేక పోతే! ఇక జర్నలిష్టు అంటారా, యింటర్వ్యూకి వెళ్ళుంటాడు ఎంత తాగాపు ఎలాలేచిందికాంక్ష రేప్ తెలుసా నీకసలు అంటూ!!

పదేళ్ళ అనుభవాలున్న తారకూ పదేళ్ళుగా వ్యాపారంలోవున్న మెరకవీధి మంగమ్మకూ తేడా ఏమిటి?

సింగపూరు జబ్బులు మంగమ్మ దుకాణంలో దొరకవు! ఊబలంక చుట్ట కంపు కాస్త కొట్టొచ్చు!

ఎన్నేళ్ళువచ్చినా తారలు మిసమిసలాడుతూ వుంటారు. పాతికేళ్ళు రాకుండానే సంసారి ఎండు నక్కలా నీరుకారి పోతుంది. కారణం?

మఖాలకు చెందిన సంతృప్తి మిసమిసల్ని సృష్టిస్తుంది. కోరికల్ని కుళ్ళబెట్టుకున్న పాతివ్రత్యం మానసికంగా కృంగదీస్తుంది. గత్యంతరం లేదు. అనుభవించాల్సిందే!

మీరామధ్య రాజమండ్రి రాగా చూశాను. మీ వయస్సు చిన్నదే. ఒప్పుకుంటాను. కాని యిక్కడ మీ కంటె చిన్న వయస్సు కుర్రాళ్ళకీ మీకంటె చిన్న వయస్సున్న సంసార్లకీ జుట్టు నెరిసిపోతోంది మీదేమో నల్లగా నిగనిగలాడుతుంటే. కారణం?

మందు. దాన్ని లిమిట్‌గా అవసరమైనంత మేరకే సేవిస్తుంటే ఆరోగ్యమూ బాగుంటుంది. హార్మోనులూ పెంపొందుతాయి. అది అందరికీ అందుబాటులో వుండదు, పైగా నీతి ఒకటుందిగా ఖర్మకాలి!

ఎంత మందీ తారాలొస్తున్నా నాకు జమునలో వుండే నిండుతనం కనిపించదు. ఆడతనానికి మారుపేరామె. ఏమంటారు?

అది "బంగిని పిల్లి" విగ్రహం. దృఢంగా బలంగా ఏపుగా ఎదిగింది అడ్డమైన మేకలూ దూడలూ పీక్కుతినెయ్యకుండా. నాకూ యిష్టమే ఆమె అంటే. వచ్చిన యిబ్బందల్లా రోజూ బంగినిపిల్లే తినలేంగదా—మధ్య మధ్యలో చిన్నరసాలూ చెరుకు రసాలూ కూడా కావాలి. పిండుకు తింటుంటే అదోరకం తృప్తి!



అవసరం మనిషిని పశువుకంటె హీనం చేస్తుంది. అమ్మలాటి దాన్ని కూడా ఆక్రమించుకుని కిందపారేసి మీద పడుతుంది. అయితే ఆ తప్పు కేవలం మగాడిదేకాదు. కన్నెపిల్లలకంటె కుతకుతలు సృష్టించి పారేస్తారు కొందరమ్మలు వయస్సుతోబాటు ఒళ్ళంతా బొద్దుగా ముద్దుగా పెంచుకుని. ఎంతగా మీద పడ్డా షావుకారు జానకిని మాడా ఏం చెయ్యగలడన్నదీ ఎవరు గెలుస్తారన్నదీ "అదృష్టవంతురాలు" లో చూడచ్చు!!

నాకో అమ్మాయి తగిలింది. మరీ పొట్టి. అందునా బాగా లావు. ఎత్తులు మరీ గుమ్మడి కాయల్లాగా, వెనకయెత్తులు యిసుక దిబ్బల్లాగా ఎదిగాయి. అయినా ఆకర్షిస్తుంది. కారణం ఏమిటంటారు?

ఎంతెంతగా ఎదిగినా ఎంత బరువుగా ఎదిగినా ఆకర్షణగా క్రమ శిక్షణతో ఎదిగివుంటాయి ఆ పొట్టి తనానికి తగ్గట్టు! రెండు రౌండ్లిచ్చి చూడండి పట్టె మంచం ఫెళ్ళుమంటుంది!

సి.హెచ్. రామమోహన్‌రావు మత్స్యపురి

దాసరికి పేరు తెచ్చిన ఉత్తమ చిత్రం "ఓ మనిషీ తిరిగి చూడు". దీనికి జనతా ప్రభుత్వం ఎవార్డు యిస్తుందంటారా? రియాలిజంను భరించగలదా జనతా?

నిర్మాత శ్రీదిడ్డి శ్రీహరిరావు అదృష్టవంతుడు. ఆ చిత్రమే గనుక జూన్ 17 తర్వాత సెన్సారయివుంటే వచ్చే లాభం కాస్తా "లెవీ" పేరుతో జనతా వాళ్ళు భోంచేసి వుండేవారు! శ్రీహరిరావుకు ఎవార్డు అక్కర్లేదు. మరి వాలుగు రూకలివ్వండి చాలు!

దేశానికి కొంపకీ ఆడపెత్తనం వస్తే సర్వనాశనం ఖాయం అన్నారు ఆనాడు శ్రీమొరార్జీదేశాయ్ ఇందిర మీద అసహ్యంతో. తర్వాత తాను అన్నమాట తప్పేనని ఒప్పుకున్నారు. ఎందుకు ఒప్పుకున్నట్టు తప్పని?

ఆడవాళ్ళ విషయంలో అప్పుడప్పుడు కొన్ని ఒప్పేసుకుంటూ వుండాలి తప్పులని. ఓ రోజున మా మంజుల్ని అన్నాను "గాడిదిగుడ్డు నీకేవున్నాయా హంగులన్నీ ప్రతిఆడదానికీ వున్నాయి" అని. రాత్రి పదీ దాటినా టీపాయ్ మీద గ్లాసులు పెట్టలేదు. తప్పయి పోయిందని ఒప్పుకోవడమే కాదు మంచం మీదకు విసిరేసి కాళ్ళు రెండూ పట్టేసుకున్నాను కాస్త కాస్త పైపైకిపోతూ!! తప్పదు!!

మావూళ్ళో మీసువిశాల సౌష్టవాల సుందరి మంజులకు మించిన అందగత్తెలున్నారు. రాకూడదూ?

కాలవ గట్లూ రేవు గట్లూ పడవల కంపూ రోడ్డుదుమ్మూ యీగలు ముసిరే మిఠాయికొట్లూ తప్పితే నాకలాటి అందాలేవీ కనిపించలేదు మీ నర్సాపురంలో. అబద్ధాలాడక రేవుదాటి బస్సెక్కి ఏతాటిపాకో మానేపల్లో పోండి — కాస్త మెరుగు! రామ్మూర్తి గారిచ్చే ఆరుబస్తాలకీ సుబ్రహ్మణ్యం గారిచ్చే మూడు బస్తాలకీ సంవత్సరమంతా లొంగిపడుండే అతివలకు వందకౌగితం కనిపిస్తే ఒళ్ళు జల్లుమంటుంది!!

సి. వి. ఆర్. శర్మ—అమలాపురం

మా కోనసీమ అంటే పడిచస్తారు సినిమా వాళ్ళు. మీరెప్పుడూ వచ్చినట్టు లేదు. కారణం?

సినిమావాళ్ళకి యిల్యూషన్స్ ఎక్కువ. కొబ్బరితోటలూ కాలవగట్లే అందాల ప్రకృతి వాళ్ళదృష్టిలో. కనీసం వరిచేల స్థానాన్ని ఆక్రమించుకుని పచ్చపచ్చగా పైరు గాల్లో పొంగి పొరలే జనప చేలల్లోకి ఒక్కసారి కూడా పోయిన జాడలేదు. సగం దెజర్టుగా మారిపోయిందిప్పుడు నా కోనసీమ! ఏం మిగిలిందిప్పుడు కొత్తగా రావడానికీ చూడ్డానికీ! పాప కూడా పోయె అమలాపురం వదిలి!

శర్మాజీ! ఎంతవరకూ చదువుకున్నారు? యీపత్రిక పెట్టకముందు ఏం చేసేవారు?

ఈమాత్రం రాయగలగడం వరకూ చదువుకున్నాను. తర్డుఫారం మిడిల్ స్కూల్ సర్టిఫికెట్టు భద్రంగా వుంది పాతపెట్లో. మూణ్ణెల్లు "మేష్టారు" పని చేశాను. రెండు నెల్లు రేషనింగ్ ఆఫీసర్ని. మరో మూడు రోజులు కొవ్వూరు హైస్కూలు లైబ్రరియన్ని. సరిగ్గా మరో మూడు నెలలు ఏలూరు జిల్లా హెల్త్ ఆఫీసులో క్లార్కుని. విసుగెత్తింది ఉద్యోగాలమీద. సరోజిని అనే ఒక కె.ఆర్. విజయలాటినాకంటె రెట్టింపు సైజున్న పిల్లమీద ప్రేమ ఫలించక ఛీ అని తిట్టి చక్కావచ్చేశాను మద్రాసుకు!

సినిమాల్లో పనిపిల్లలుగానూ పొలం పిల్లలుగానూ గంపో గడ్డిమోపో నెత్తిని పెట్టుకుని పోయే హీరోయిన్లను చూస్తే నవ్వురాదూ మీకు? ఏ వూళ్ళో వుంటారండి అలాటి అందగత్తెలు పొలాల్లో పని మనుషులుగా?

రంగు తేడా తప్పితే యీ హీరోయిన్లకంటె అందంగానే వుంటారు కొందరు. గుండెలమీద ఒక్కగుద్దు గుద్దితే స్ప్రింగ్ యాక్షనిస్తాయి ఆ ఎత్తులు. వీళ్ళదగ్గరేముంది చపాతీలూ పరోటాలూ తప్పితే. ఆ విధంగా మన నిర్మాతలు పొలాల్లో రసాలూరే పడుచుపిల్లల్ని అవమానిస్తున్నారనే అనాలి!!

జూన్ 31న పద్మశ్రీ భానుమతి మద్రాసులో ఒక ప్రెస్ కాన్ఫరెన్సు ఏర్పాటు చేసింది. ఈకాన్ఫరెన్సుకు కారణం ఆమె ముందుగా తెలియజెయ్యలేదు. శ్రీమతి భానుమతికి యిప్పటికీ పాత్రికేయుల్లో నాగేశ్వరరావు రామారావులకన్న ఎక్కువ అభిమానమే వుంది. ఆమె ఏదీ దాచుకోదు. నిష్పక్షపాతి. హిపోక్రాట్ కాదు.

(9 వ పేజీ తరువాయి)

అన్నారట కొందరు పెద్దలు. ఇదే నిజమైతే యీజవాబు కరక్టుగానే వుందనుకోవచ్చుగదా? తన ట్రైలర్ చనిపోతే ట్రస్టు ఎందుకివ్వాలి పైకం? జమున ఎందుకు యివ్వలేదు. ఆఫ్టరాల్—ఒక చిత్రంలో నటించి ఆ యాభై వేలో అరవై వేలో ఒక్కసారే ఆ కుటుంబానికి యిచ్చి పారెయ్యొచ్చుగా!! కాగా "ట్రస్టు" కార్యకలపాల మీద "అసంతృప్తి" ఏర్పడిందా జమునకు!?

బాహాటంగా రావాలి ముందుకు

ఒక్క జమునే కాదు వాణిశ్రీ కూడా 'ట్రస్టు' అని పేరు చెప్పలేదే గాని అదే అర్థం వచ్చే మాటలు విసిరింది ఒక స్టేట్‌మెంటులో సంఘంలో సభ్యుల్లో లుకలుకలు వుండవచ్చు. కాని ట్రస్టుమీద "అసంతృప్తి" గమనించదగ్గది. అపోహలకు ఆస్కారమిస్తోంది. కాగా జమున గాని వాణిశ్రీ గాని మరొకరు గాని విసుర్లు విసరడం కంటె యెదమిద్దంగా ప్రకటించడం ఎంతయినా అవసరం. ఇది ట్రస్టు "సంతృప్తి"గా నడవడానికి దారి చూపిస్తుంటే తప్ప నేరం కాదు! ట్రస్టు సక్రమంగా సజావుగా నడుస్తుంటే దాని కింత బురద పులమడమూ అంతగా సభ్యత కాదు.

జమున తన పేరు ప్రఖ్యాతులతో తన స్వశక్తిమీద ఒక 'నిధి'ని ఏర్పాటు చేసి మరికొందరు అభాగ్యుల్ని ఆదుకోగలిగితే అభినందించని వాళ్ళుండరు. "అసలంటూ ఏదో ఒకటివుంది. దాన్ని ఆడిపోసుకుంటేనే వస్తుంది యిబ్బంది" అంటున్నారు అభిజ్ఞులు,

ఏది ఏమైనా ఆర్టిస్టుల సంఘం పరస్పరం పేడ చల్లుకుంటోందిప్పుడు. ఈ పేడముద్దలు దారితప్పి అటు ట్రస్టు గోడలమీదకు పోవడం సముచితంకాదు. ఏదైనా వుంటే అది నలుగురూ కూర్చుని చర్చించుకుని సరిదిద్దుకోవాలేగాని వీధి కెక్కడం శ్రేయోదాయకం కాబోదు.

శ్రీమతి జమునకిప్పుడు మంత్రుల్లో పలుకుబడి వుంది. సత్యభామకున్నంత దర్పమూ ఠీవీ సౌందర్యమూ అన్నీ వున్నాయి. జమున అంతస్తును తక్కువగా అంచనా వేసుకుంటున్నారు ప్రభాకర రెడ్డి (అధ్యక్షులు) అనుకుంటున్నారు తక్కిన ఆడతారలు కూడా. కనుకనే ఆడ పటాలం అంతా దాదాపు ఒక్క త్రాటిమీద నడుస్తోంది. మగవాళ్ళకు మింగుడు పడడం లేదీ సరికొత్త కథలోని కదనం!



గుమ్మంలోపల ఎవరున్నారు గుమ్మం బయట ఎవరున్నారు అన్నది తేలడంలేదిక్కడ. ఎలా అయినా బాధలేదు అతగాడు కాస్త చొరవవున్న మగాడైతే. తను లోపలుంటే ఛట్టున లోపలకు లాగేసుకుని తలుపేసెయ్యనూగలడు. ఆమె లోపలుంటే హుమ్మని మీదకు దూకి గోడపక్కకితోసేసి తలుపు మూసెయ్యనూగలడు. అటునుంచి యిటా యిటునుంచి అటా అన్నది అన్నపూర్ణావారి "ప్రేమలేఖలు"లో ప్రదర్శిస్తారు మనకు జయసుధ మురళీమోహన్‌లు!

స్పెషల్ న్యూస్

చక్కగా మాట్లాడుతుంది. కంచుకంఠంతో కలకల్లాడిస్తుంది సభను. సభ్యత సంస్కృతి ఆవిడకు ఆభరణాలు. ప్రెస్ కాన్ఫరెన్సు అనగానే తెలుగు తమిళ మలయాళ కన్నడ ఆంగ్ల పత్రికలవారంతా పదినిమిషాలు ముందుగానే హాజరయారు.

పెసరట్టూ ఉప్మా అల్లంచెట్నీతో సహా ఉపాహారంగా పెట్టింది సభకు ముందు పాత్రికేయులందరికీ. ఉప్మా పెసరట్లకంటె ఆవురావురుమంటూ అల్లం చెట్నీ ఖుర్భరంగా కాజేశారు పాత్రికేయులు. ఆంధ్ర పత్రిక శ్రీనివాస్ వుండబట్టలేక ఆనందంగా అడిగేశాడు "యీ అల్లంచెట్నీ చేయించడంలో మీ అభిరుచి ఏమిట"ని!

"ఖుష్బుముండకి అల్లం చెట్నీ అన్న సామెత వినలేదూ! అప్పుడప్పుడు పరిస్థితుల్నిబట్టీ పరిసరాల్నిబట్టీ వంటలువేస్తూ చేయిస్తూ వుంటాను నేను" అందామె పత్రికలవాళ్ళంతా పగలబడినవ్వుతుండగా.

శ్రీనివాస్ వూరుకోలేదు. "అంటే అల్లంచెట్నీ తిన్న మేము ఖుష్బుముండలమా?" అన్నాడు ఎదురు తిరిగి "మీరే" అనలేక!

భానుమతి తడుముకోలేదు. "ఎవరైనా కావచ్చు. అల్లంచెట్నీకి ఖుష్బును విరగదీసేసి ఆరోగ్యాన్ని ప్రసాదించే నేచరుంది. నేను మంచిగానే అన్నాను. మీరెందుకు కంగారుపడతారు?" అని! శ్రీనివాస్ చిన్నబుచ్చుకున్నాడు సభ నవ్వుతుండగా!

"ఇంతకీ ఏమిటి విశేషం? ఎందుకు పిల్చారు ప్రెస్ వాళ్ళని?"—ప్రశ్నించాడు సినీ న్యూస్ ఆనందన్ తొందరగా విషయం తెలుసుకోవాలన్న ఆదుర్దాతో.

"నాకేమీ తోచలేదు. ఖాళీగా వున్నాను. కాస్సేపు మీతో మాట్లాడుకుందామనిపించింది. వేరే ప్రత్యేకమైన కారణంలేదు. అందామె ముభావంగా ముక్తసరిగా పైట కాస్త సర్దుకుని!

"ఆడవాళ్ళు ఎంత బిజీగావున్నా ఏ ఆలోచనల్లోవున్నా పైటసంగతి మరచిపోరు. సర్దుకుంటూనేవుంటారు. కారణం?" ప్రశ్నించాడు కాగడాశర్మ సర్దుకున్న పైటలోని పూర్ణ కుంభాల్ని మరోసారి పరికిస్తూ.

"చూసే జబ్బున్న వాళ్ళు ఎదురుగా వున్నప్పుడు సరుకున్న ఆడది సర్దుకోవడం సర్వసహజం" అంది ఖచ్చితంగా మాటల్లో పొదుపుకు ప్రయత్నించకుండా. "శ్రీనివాస్‌కి అల్లంచెట్నీమీదా శర్మగారికి ఎత్తుపల్లాలమీదే వుంటుంది దృష్టెప్పుడూ" అన్నాడు వాసిరాజు ప్రకాశం సభను హ్యూమర్‌లో ముంచేస్తున్నానన్నట్టుగా. సభంతా శ్రీనివాస్ వైపుకీ కాగడాశర్మ వైపుకీ తిరగబడింది అదోలా నవ్వుముఖాలతో చూస్తూ!

"ఎట్‌లీస్టు! వాళ్ళకా జబ్బయినావుంది. ఖర్మకాలి చాలామందికి ఏదీ వుండడం లేదు. చచ్చు వాజమ్మల్లా అచేతనంగా చెప్పిందివిని ఏదో మరచిపోతామేమో అన్నట్టుగా రాసుకుని చక్కాపోవడం తప్ప!....లేకపోతే ఖర్మ కాకపోతే.... యిప్పుడు నేను మాట్లాడిందేముంది గనుక మీరు కాగితాలు ఖరాబు చేసుకుంటున్నారు? ఈ మాత్రం మాటలు జ్ఞాపకం వుండవా రాసుకోకపోతే!"

సభ మరోసారి గొల్లుమంది.

"సరే! అసలు విషయం చెప్పండి! యీప్రెస్ కాన్ఫరెన్సు దేనికి?" అడిగాడు జగదీష్‌బాబు సూట్‌కేసు చేత్తో పుచ్చుకుని తనకు మరోచోట మరో అర్జంటు మీటింగేదో వుందన్నటుగా! మోహన్ కుమార్ "పరవాలేదు కాస్సేపు కూర్చుందాం" అన్నట్టుగా సంజ్ఞచేశాడు జగదీష్‌బాబుకి!

భానుమతి క్లారిఫై చేసింది తనకేమీ ప్రత్యేకమైన కారణంలేదనీ సరదాగా కాస్సేపు గడుపుదామని పిల్చాననీ ఏదైనా వుంటే మీరే అడగమనీ.

(తరువాయి 14 వ పేజీలో)

ఆమె కిష్టమైంది తింటుంది: ఇష్టమైనట్టు పడుకుంటుంది: వీళ్ళెవరు అడగడానికి? శ్రీమతి భానుమతి సూటి ప్రశ్న: మూడు రోజులు మనది మనది కాదనుకుంటేచాలు అశోకానుంచి అమాంతం వచ్చేసేవి పద్మశ్రీలు!

కొత్త సంగతులు

సుమారు పది సంవత్సరాల సెన్సార్ షిప్ తర్వాత పాకిస్తాన్ మిల్టరీ ప్రభుత్వం అక్కడి పత్రికలకు పూర్తి స్వాతంత్ర్యం ప్రసాదించింది మొన్న మొన్ననే. రచనా స్వాతంత్ర్యం అంటే ఏమిటో పూర్తిగా మరచిపోయిన పత్రికలవాళ్ళకి యీ స్వాతంత్ర్యాన్ని ఏంచేసుకోవాలో అర్థం కాక ఛస్తున్నారు. కొంతమంది పత్రికల వాళ్ళు మిల్టరీ అధికార్లకు ఫోన్‌చేసి "ఇప్పు డిచ్చిన యీ స్వతంత్ర మంటే ఏమిటి? దీన్ని మేము ఎలా ఉపయోగించు కోవాలి?" అని అడిగారట. "మీరు మా జోలికి రానంతవరకూ మేము మీజోలికి రాము. అదొక్క టే షరతు. మిగతాది ఏదైనా రాసేసుకోండి" అన్నాడు మిల్టరీ ఎడ్మినిస్ట్రేటరు! అంతే! ఆతర్వాత పత్రికలకు పేజీలు చాలడంలేదు!

నిర్మాణవ్యయంమీద ప్రభుత్వం విధించిన కొత్త సుంకాన్ని ధిక్కరిస్తూ మద్రాసు నిర్మాతలు (రాజారమేష్ జన్మజన్మల బంధం) హైకోర్టులో వేసిన దావాను పురస్కరించుకుని హైకోర్టు వారు వారి చిత్రాలను విడుదలచేసుకోవచ్చు ననీ, అయితే ప్రభుత్వ విధాన మేమిటో యిదమిద్ధంగా తేలేవరకూ ప్రభుత్వం విధించిన అదనం సుంకాన్ని (అసలు సుంకాన్ని చెల్లించి) ఏదైనా బేంక్‌లో డిపాజిట్ చెయ్యవలసిందిగానూ జడ్జిమెంటు యిచ్చిందట. యీజడ్జిమెంటులో ఒక తికమక కనిపిస్తోందట నిర్మాతలకు. ప్రభుత్వం కొత్త సుంకాన్ని "నెగిటివ్" మీద విధించగా హైకోర్టు "ప్రింట్లమీద" అందట! ఇదేమైనా "టైపింగ్ ఎర్రరా?" అన్నసమస్యలో పడిపోయింది పరిశ్రమ! హైకోర్టు జడ్జిమెంటులో "అచ్చుతప్పులుం"టాయా? కొంపలు మునిగిపోవూ?!

* * *

నటుడు మోహన్‌బాబు ఉన్నట్టుండి ఉన్నతస్థితికి వచ్చేశాడు. శుభ తండ్రిగారు స్వర్గీయ వేదాంతం రాఘవయ్య. తల్లిగారు అలనాటి సెక్సుసుందరి సూర్యప్రభ. ఈమధ్యనే సూర్యప్రభకూడా చనిపోయింది. ఇంత పరిశ్రమలోనూ ఏకొద్దిమందో తప్ప ఎవరూ వెళ్ళలేదట శుభను ఓదార్చడానికి. ఒక్క మోహన్‌బాబే ఆ బాధ్యతను కర్తవ్యంగా స్వీకరించి అండగా వున్నాడట అక్కడ! శుభాకాంక్షలు!

* * *

మద్రాసు ముఖ్యమంత్రి యం జి.ఆర్. గవర్నరు పట్వారీ బాటలోనే ప్రయాణం చేస్తున్నారు. ప్రొహిబిషన్ను మరీ మరీ స్ట్రిక్ట్‌చేసేసిందిప్పుడు ప్రభుత్వం అరెస్టులూ శిక్షలూ వగైరా వార్తలతో పత్రికలూ జైళ్ళూ నిండిపోతున్నాయి. ఎమర్జన్సీలో జైళ్ళకు పోయినవాళ్ళందరూ బయటకు వచ్చెయ్యగా ప్రస్తుతం జైళ్ళు దాదాపు ఖాళీగా వున్నాయి. ప్రొహిబిషన్ నేరస్తులు ఆ ఖాళీని భర్తీచేస్తున్నారనీ కొన్నాళ్ళకి జైళ్ళలో చోటు చాలకపోవచ్చుననీ కామెంట్!

దాదాపు నలభై ఏళ్ళు వచ్చినా "యిప్పుడప్పుడే పెళ్ళిచేసుకోదల్చుకోలేదు" అంటున్నారు మన తెలుగుతారలు కొందరు కొత్తగా వచ్చిన కొన్నిపత్రికల్లో. పెళ్ళితో సంబంధంలేకుండా అవసరాలైనా తీరుతూ వుండాలి వీళ్ళకి. లేదా మనిషికుండే మామూలు చలనంకూడా లేని జడపదార్థాలైనా (కొజ్జాలు) అయివుండాలి. నలభై ఏళ్ళదాకా ఏదీ అక్కర్లేకపోతే అంతకంటె అర్థమేముంటుంది మరి అన్నాడు ఒక హాస్య నటుడు కాస్త సీరియస్‌గానే!

* * *



పొట్ట కాస్త పల్చబడ్డప్పుడే పైఎత్తులకు కాస్త విలువ లభిస్తుంది. పొట్ట పైఎత్తులతో పోటీపడ్డ తర్వాత గతిలేని మగాడికి గంజి పాయస మన్నట్టుగానే సాగుతుంది వ్యవహారం. జయలలితకొచ్చిన పొట్ట చూస్తుంటే యీ ఎత్తులామెవేనా అన్న సందేహం వస్తుంది! ఈ సందేహానికి సమాధానం కనకలక్ష్మీవారి "అన్నదమ్ముల శపథం"లో లభిస్తుందేమో చూద్దాం?

(13వ పేజీ తరువాయి)

"జమునకీ ఆర్టిస్టుల సంఘానికీ జరుగుతున్న రభసమీద మీ కామెంట్ ఏమిటి." ప్రశ్నించాడు మోహన్‌కుమార్.

"ఏం? జమునకేవీ పిక్చర్లు లేవా యిప్పుడు పాపం!" అంది భానుమతి అదో రకం యాసగా వ్యంగ్యంగా.

"రామారావుగారితో అయిదారు పిక్చర్లు వచ్చాయి. లేకపోవడమేమిటి?" అన్నాడు జగదీష్‌బాబు!

"అంటే, రామారావుగారు చేయిస్తున్నారంటారా యీ అల్లరంతా? నేనలా అనుకోను. నాకు తెలిసినంతవరకూ ఆయన గొడవలకి చాలా దూరం...."

నవ్వుకున్నారు పాత్రికేయులు!

"జమున తన పేరు ప్రతిష్టతో తాను వ్యక్తిగతంగా యిస్తున్న సంఘ సంక్షేమ ప్రదర్శనలను సంఘపరంగానే యివ్వాలి తప్ప వ్యక్తిగతంగా యివ్వరాదు అంది సంఘం. దాంతో వచ్చిందీరభసంతా...." అన్నాడు కాగడాశర్మ!

"ఆమె కిష్టమైంది ఆమె తింటుంది. ఇష్టమైనచోట పడుకుంటుంది వీళ్ళకెందుకు మధ్య!" అంది భానుమతి సీరియస్‌గా!

"తినచ్చు! కాని వచ్చిన చిక్కల్లా— కేవలం నాదృష్టిలో—పడుకోవడం దగ్గరే!" అన్నాడు సభాపతి.

"నాన్సెన్స్! ఎవరిష్టమొచ్చినట్టు వాళ్ళు పడుకుంటారు. మీరెవరడగడానికి?"— భానుమతి.

"కొన్ని పడకలు కొందరికి కొన్ని కొన్ని రకాలుగా నచ్చకపోవచ్చును గదా! మీరెవరు మీయిష్టం వచ్చినచోట యిష్టమొచ్చినట్టు పడుకుందుకు?" — మరో పాత్రికేయుడి విసురు!

"ఫిలిం పరిశ్రమలో ప్రతి ఒక్కళ్ళూ అందరి యిష్టంప్రకారం పడుకోవాలంటేనూ భోంచెయ్యాలంటేనూ నేను ఒప్పుకోను. అదే నా విషయంలో అయితే నోట్లో కిరసనాయిలు గుడ్డకుక్కి నిప్పంటిస్తాను...." కాస్త సీరియస్‌గానే వుంది యీసారి భానుమతి గొంతు!

"ఇప్పుడు మిమ్మల్ని అడిగింది పడుకోవడం గురించి కాదు. జరుగుతున్న రభస గురించి!" ప్రశ్నించారు డాక్టర్ మల్లిఖార్జునరావు

"ఊళ్ళో లక్ష రభసలు జరగచ్చు. పత్రికలవాళ్ళు గనుక మీకవసరం. అవన్నీ నాకనవసరం. అడిగారు గనుక చెబుతున్నా. అసలు యీమగాళ్ళందరూ ఎవరండి ఒక ఆడదాన్ని శాసించడానికి?"—అంతా మన మంచికేలో భానుమతిలా మారిపోయింది భానుమతి!

"ఈ మగాళ్ళకందరికీ ఆవిడ ఒక్కత్తీ పోవడం యిష్టం లేకపోతే వేరే బస్సులో వెనకాల పొమ్మనండి. ఎక్కడెక్కడేం చేస్తోందో ఎంతసంపాదిస్తోందో—అదే సంఘ సంక్షేమం కోసం—చూస్తూ పరిశీలిస్తూ పొమ్మనండి. ఎక్కడెక్కడ ఎంతెంతమంది మగాళ్ళు కొట్టారో— కొట్టించుకున్నారో —చప్పట్లు—చూడమనండి. చూసి గట్టిగా గోలెత్తమనండి" యీ జవాబుకు సభ దద్దరిల్లిపోయింది!

"కొట్టమనండి కొట్టించుకోమనండి అంటూ మళ్ళీ మధ్యలో చప్పట్లు అని జోడించారెందుకు—" ప్రశ్నించాడు కాగడాశర్మ! "అపార్థం చేసుకోవద్దు. ఆర్నెల్లుసావాసంచేస్తే వారు వీరైనట్టు ఎదురుగా మీరు కనిపిస్తే మీభాష చక్కా వచ్చేసింది నోట్లోంచి. అంతే...." అంది భానుమతి నాలిక కొరుక్కుని!

"పద్మశ్రీ ఎవార్డుర్ని!! ప్రభుత్వం రద్దు చేసింది. ఏమంటారు మీరు?" అడిగాడు ఆనందన్!

"అయామ్ వెరీ హేపీ. ప్రతిగాడిదా తెచ్చేసుకుందీ మధ్య మూడురోజులు ఢిల్లీ అశోకాలో మకాంపెట్టి, మార్చుకోవడం కోసం ముప్ఫయ్ చీరలు పట్టుకుపోయి! నాన్సెన్సు! విలువపోయింది...."

"ఈ సంవత్సరం జమునకొస్తుంది అని మేము అనుకున్నాం—" అన్నాడు ఒక తమిళ జర్నలిస్టు!

"నేననుకోలేదు. ఆమెకన్ని చీరలున్నాయని నేననుకోను. అందునా పొదుపరి. పిసినిగొట్టు. ఏదొచ్చినా ఎవరూ ఏదీ చెయ్యకుండా ఉచితంగానే వచ్చెయ్యాలని ఆమె కోరిక!" మళ్ళీ నవ్వింది సభ

"ఏదొచ్చినా అంతేనా?" అడిగాడు కాగడాశర్మ.

"అంతేమరి! ఎంత ప్రయత్నించినా రాకపోవచ్చు ఒక్కొక్కప్పుడు ఒక్కొక్కటి. దేనికైనా ప్రాప్తం ముఖ్యం—" అంది తాను కూడా కాస్త నవ్వుతూ!

"ఇంతవరకూ పద్మశ్రీలను మిస్‌యూజ్ చేసుకున్న—అంటే తెరమీద బిరుదులుగా వేసుకున్నవాళ్ళమీద ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందట? దీనిమీద మీవ్యాఖ్య?"

"ఎవరిమీద తీసుకుంటుందట! మామీదా? మేంవేసుకోలేదే తెరమీద? వెయ్యమని కనీసం ఆర్డించలేదే? మమ్మల్ని కాకాపట్టడంకోసం నిర్మాతలే ఆడ్డమైనవీ తగిలించారు తెరమీద. తొలగించుకోమనండి వాళ్ళనే. లేకపోతే ప్రభుత్వం తీసుకునే చర్యలకు వాళ్ళే చెప్పాలి జవాబు రేపు"

"అంటే మీ పొరబాటు లేదంటారు?"

"ఏ ఆర్టిస్టు పొరపాటూ ఎప్పుడూ వుండదు! మామెప్పుకోసం కాకాపట్టి మా బిరుదులన్నీ తెరమీద తగిలించి మాకు కుర్చీలు మోసిన వాజమ్మలదే పొరబాటు!" — "నిర్మాతల్ని వాజమ్మలనవచ్చునా?" ఒక ప్రశ్న!

"వాజమ్మలు కాని వాళ్ళని గురించి నేననలేదు. అది గుర్తించాలి మీరు—" అంది భానుమతి!

(From cur Missing Cotteepcndent)



తిండికీ గుడ్డకీ లోటు లేనంతవరకూ అందాలు అందాలుగా నిలబడతాయి. ఏదో లేదన్న దిగులు ఆవహించగానే అందాలు అదృశ్యమైపోయి ముఖాలు నీరసాల్లో మునిగిపోతాయి. భర్త బయటకుపోతుంటే యిది లేదని చెప్పలేదు. పక్కింటి పుల్లమ్మగారి దగ్గర పరపతి ఎగ్జాస్టు అయిపోయింది. ఏంచెయ్యాలి ఆ సంసారం? జవాబు ప్రపూర్ణవారి 'బలే అల్లుడు'లో లభిస్తుంది!

ఉత్తరాలు

పాఠకుల సంతృప్తికోసం "ఉత్తరాలు" పేజీ ఒకటి కేటాయిస్తున్నాం. ఉత్తరం ఎక్సర్సైజు బుక్‌లో ఒక పేజీకి మించి వుండకూడదు

గుణవంతులు

శ్రీ కాగడాశర్మగారికి,

15-6-77 సంచికలో నేను వ్రాసిన ఉత్తరాన్ని ప్రచురించాక. అందు మీదట చాలా రభస అయింది. ఆ ఉత్తరాన్ని మాదిరెడ్డి సులోచనగారు చదివారట. ఆర్. ఎస్, ఎస్. ప్రచారక్ రామ్మూర్తిగారితో చెప్పి బాధపడ్డారట. ఆమె ఒక సంవత్సరం తన రచనల మీద వచ్చిన ఆదాయాన్ని కొక్కిరిణి ఉచిత వైద్యశాలకు యిచ్చారు. ఆ విషయం మీకు నేను వ్రాశాను. కాని మీరు ఎన్. టి. ఆర్. ప్రభాకరరెడ్డి గార్లతో సులోచనారాణిగార్ని కూడా కలిపి వ్రాయడంతో చందా యిచ్చి కూడా ఆమె అపనిందపాలైనారు.... నేను సులోచనారాణిగారికి క్షమాపణ చెబుతూ ఉత్తరం రాశాను....కాబట్టి నా పరిస్థితిని అర్థం చేసుకోగలరు....

వై. భాస్కర్—నల్గొండ

(కాగడాలో ప్రచురింపబడ్డ ఆ ఉత్తరమూ యిప్పుడు వ్రాసిన యీ ఉత్తరమూ నా దగ్గర భద్రంగా వున్నాయి. ఎప్పుడైనా మద్రాసు వస్తే చదువుకోండి మరో సారి. మీ ఉత్తరాల్ని యథాతథంగా ప్రచురిస్తే అచ్చులో రెండు పేజీలు అవుతుంది. ఎడిట్ చేసి అసలు విషయాన్ని ప్రింటుకివ్వటం మా వృత్తి. అంతే తప్ప మొత్తం ప్రచురించాలనుకోవడం కేవలం దురాశ. మీరు ఎన్. టి. ఆర్. ప్రభాకరరెడ్డి గార్లతో సులోచనా రాణిగార్ని కలిపి ఒకేవాక్యంలో ప్రస్తావించారు. ఆ యిద్దరూ చందా యివ్వనప్పుడు యీమె యిచ్చినట్టు అర్థంవస్తుందా?.... గతం గతః' క్షమాపణ చెప్పుకున్నామన్నారుగా?....తప్పులేదు! తప్పు నొప్పుకొనినవారు గుణవంతులు.

—ఎడిటర్)

• • •

ఎవరీ రుక్మిణి?

కాగడాశర్మగారికి,

ఎంత సినిమా పత్రికైనా రీడర్స్‌కి కొంచెం రాజకీయాలు కూడా అవసరం. మొరార్జీదేశాయ్ ప్రెసిడెంటుగా (ఇండియాకు) నిలబెట్టడానికి విశ్వ ప్రయత్నం చేసిన యీ రుక్మిణీ అరండేల్ ఎవరు? ఆమె ఖ్యాతి ఏమిటి? చరిత్ర ఏమిటి? మీకు తెలిస్తే వివరించగలరు?

శ్రీరామ్మూర్తి—రాజమండ్రి

(ఆవిడెవరో నాకూ తెలియదు. ఎప్పుడో ఏనాడో ఎవరినోటో విన్నాను ఆ పేరు. మీలాగే ఇప్పుడు నాకు కూడా సందేహం వస్తే 'ఒక నాటి గొప్ప డాన్సర్' అంటున్నారు కొందరు! రాజకీయంగా ఆమె చరిత్ర నాకు తెలియదు. జనతా వాళ్ళే తిరస్కరించారామెను. మొరార్జీగారికి ఆవిడ మీద అంత అభిమానం దేనికన్నది ఎవరికి వారు వూహించుకోవడం మంచిది. గవర్నర్లుగా వచ్చిన యీ పట్వారీలను గురించి ముఖర్జీలను గురించీ తదితర రవిశంకర్ మహారాజుల్ని గురించీ ఎప్పుడైనా విని చచ్చాము గనుకనా? అంతా ఆయోమయంగా హాస్యాస్పదంగావుండి యీ పదవుల్లోకి వచ్చేస్తున్న అనేకానేక అనామకుల్ని చూసుంటే! జనతా వాళ్ళు అరండేల్‌ను కాదంటే ఎంత అవమానం మిగిలిపోతుందామె దృష్టిలో మొరార్జీకి! ఇందిర మెరుగనిపిస్తోంది ఒక్కొక్కడి తీరు చూస్తుంటే!

—ఎడిటర్)

• • •

సవేరా సుఖతరం?

శ్రీ శర్మగారికి, నమస్కారాలు!

చాలా విషయాలు తెలిశాయి గత కాగడాలో. చాలా పత్రికల్లో వచ్చిన వార్తలే మీరూ రాశారు. కాని మీ రాతల్లో తెలిసినన్ని వివరాలు తెలియవు తక్కిన పత్రికల్లో "ఇంటికంటె గుడి పదిలం....సవేరా హోటలుసుఖతరం" ఆహా! ఎంత కమ్మటి ఎక్స్‌ప్రెషన్! ఎవరివ్వగలరు — ఎవరిచ్చి చచ్చారు గనుక? (మీ భాషలో)

జమున ఇల్లొదిలేసి సవేరాలో చేరిందా? ఈర్ష్యగా వుంది నాకు! హోటలు ఖర్చు కంటె యింటి ఖర్చు పెరిగిపోయుంటుంది పాపం! రామారావుగారు నాలుగు పిక్చర్లిప్పించారా! బాగు బాగు, సంతోషవార్త! అంతటి నటి అంతటి అందగత్తె అడవికాచిన వెన్నెల కాకూడదు. నాలుగు పిక్చర్లుండాలి. మన కానందం సమకూర్చాలి! మన హీరోలకంటె జమున పెద్దది కాదు. కాని కుర్రపిల్లలే కావాలంటున్న తరుణంలో రామారావుగారి 'వితరణ' కడుమెచ్చుకో దగ్గది! మరీ పురాణ పాత్రల్లో పెట్టి పట్టుచీరల్లో దాచడం కంటె ఆ విగ్రహాన్ని యిప్పుడైనా 'గ్లాసు బీరువాల్లో మిఠాయిలు'లా కలకల్లాడిస్తేనే అందం మరి. జమునకు నా శుభాకాంక్షలు—ఓ వెలుగు వెలగాలి.

ఎస్. కె. రావు—విశాఖపట్నం

• • •

ఉత్తరాలు బాగున్నాయి

శ్రీ కాగడా శర్మగార్కి, శ్రీమతి జమునకూ తెలుగు సినీ ఆర్టిస్టు అసోసియేషన్ అధ్యక్షులకూ మధ్య జరిగిన కరస్పాండెన్స్ చదివాక (కాగడాలో) అసలు కథ అంతా అరిటి పండు ఒలిచి చేతికిచ్చినట్టు అర్థం అయింది. తక్కిన పత్రికల్లో స్టేట్‌మెంట్సు తప్పితే అసలుకథ ఏమిటో తేల లేదు.

మీరు ప్రచురించిన ఉత్తర ప్రత్యుత్తరాలు చదివాక (కల్పనే కావచ్చు) కడుపుబ్బ నవ్వుతున్నాం. అంత తెలివి తక్కువగా హాస్యరస భూయిష్టంగా వుంటాయా మన సినిమా వారి చర్యలు! ఏమైనా జర్నలిజంలో అప్పుడప్పుడు మీరు చొప్పించే కొత్త పద్ధతులూ కొత్త ధోరణులూ అందరికీ సాధ్యం కావు గనుకనే యిన్ని పత్రికలొచ్చినా దేనికో కాగడాను కొనికిరాలనిపిస్తుంది. తెలుగు సినిమా ఆర్టిస్టుల సంఘం సంవత్సరానికో దుమారంలో మునిగిపోవలసిందేనా? అప్పుడు కృష్ణ, తర్వాత వాణిశ్రీ, ఆ తర్వాత జగ్గయ్యగారి రాజీనామా! ఇప్పుడు జమునతో రభస! ఇంత కంటె సత్కార్య క్రమాలు లేవా దొరకవా సంఘానికి! ప్రజల్లో ఎందుకింత చిన్నబుచ్చుతున్నారు సంఘాన్ని! వ్యవహారం చూస్తుంటే చిన్నా పెద్దలకు చెందిన ఆడా మగా తగాదాల్లా కనిపిస్తున్నాయే తప్ప తగిన రీజన్స్ కనబడుట లేదు!

ఎన్. నారాయణమూర్తి-కాకినాడ

• • •

తెలుగు సినిమాలు

కాగడా సంపాదకులకు,

ఏ తెలుగు సినిమా చూసినా ఒకే రకం కథ. ఒకే రకం సింబాలిజమ్స్. అవే కోనసీమ కాలవ గట్లు! అదే రకం ఫైట్సు! మీదు మిక్కిలి ఏ చిత్రం చూసినా జయసుధ. తప్పితే జయప్రద! ఎందుకు చూడమంటారు మమ్మల్ని సినిమాలు సినిమా వాళ్ళు? ఏముందట కొత్తదనం! వాళ్ళని వాళ్ళు నాశనం చేసుకుంటున్నారు. వాళ్ళు తియ్యకపోతే వాళ్ళు చూడగలరా తమ సినిమాలు? మేము దొరికామా తేరగా? ....ఒద్దుబాబూ మనకొద్దీ తెలుగు సినిమాలు అంటున్నారు యిప్పటికే కుర్రాళ్ళూ కుర్రపిల్లలూ! ఇందిరాగాంధీ మీద ఏర్పడ్డ అసహ్యం జనతా విజయానికి కారణమైనట్టు తెలుగుసినిమాలమీద విరక్తి హిందీవాళ్ళకి డబ్బు సాధించి పెడుతోంది. నేను చూసిన చివరి తెలుగు సినిమా కురుక్షేత్రం. నమ్మండి!....

టి. రామచంద్ర—విజయవాడ

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya nters, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor: K. Kameswara Sarma. Phone: 44 . Publisher: DOCTOR Phone: 441316.

KAGADA 15-7-77 16 R. N. No. 8223/57 REGD. No. M. 7567. Rs. 1

కాగడా

రాజకీయాల్లో సినీ రుక్సానాల పాత్ర

సినిమాల్లో రాజకీయ వాదుల సుఖాలు

సవేరా సుందరికి భానుమతి సపోర్టు

పద్మశ్రీలు పోయాయి: సరికొత్త శుభవార్త



వెండి పళ్ళానికి ముక్కూ నోరూ కళ్ళూ పెట్టినట్టుందే తప్ప ముఖంలో ఏ భావమూ లేదు. అయినా భావాలూ ముఖాలూ కాదిప్పటి నిర్మాతలకు కావలసినవి. ఎత్తులూ సైజులూ మాత్రమే గణనకొస్తున్నాయి. అచిరకాలంలో అసాధారణమైన ఎత్తులకు ఎగబ్రాగిన దీప!

పొలిటిక్స్‌లో సెక్స్: సి[illegible]మాలో పొలిటిక్స్